ప్రజావీక్షణం దినపత్రిక
విలేకర్లు కావలెను
అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ విలువలతో కూడిన జీవన శైలిలో
ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ
ప్రజల పక్షాన నిలబడాలని అనుకుంటున్నారా.?
బాధ్యతయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా.?
అయితే రండి.. అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..
తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా
జిల్లాలు, మండలాల వారీగా నిబద్ధతతో
పని చేసే విలేకరులు కావలెను
PJV ప్రజా వీక్షణం టీవి
9866330400

# ప్రజావీక్షణం

దినపత్రిక

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

PJV ప్రజా వీక్షణం టీవి
Subscribe

www.prajaveekshanam.in సంపుటి:16 సంచిక :195 08 సోమవారం, జూన్ 2026 పేజీలు : 12 వెల:రూ.2/-

Published from : Vijayawada, Krishna, Guntur, Kakinada, Vishakhapatnam, Vijayanagaram, Prakasham, Kadapa, Kurnool, Tirupathi, Anantapur, East Godavari, West Godavari

## 'హైడ్రా'కు హిట్లరే స్ఫూర్తి.. సీఎం రేవంత్ వ్యాఖ్యలతో దుమారం




● హిట్లర్ స్ఫూర్తితోనే హైడ్రా ఏజెన్సీని ఏర్పాటు చేశానన్న సీఎం రేవంత్ ● బెంగళూరులో జరిగిన ఓ కార్యక్రమంలో వ్యాఖ్యలు ● రేవంత్ వ్యాఖ్యలపై బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల తీవ్ర ఆగ్రహం ● ఇది కాంగ్రెస్ హిట్లర్, ఎమర్జెన్సీ మనస్తత్వానికి నిదర్శనమన్న బీజేపీ ● చారిత్రకంగా రేవంత్ వాదనలో నిజం లేదంటున్న నిపుణులు

(ప్రజా వీక్షణం)

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు జాతీయ స్థాయిలో పెను దుమారం రేపుతున్నాయి. రాష్ట్రంలో ఆక్రమణల తొలగింపు, విపత్తుల నిర్వహణ కోసం ఏర్పాటు చేసిన 'హైడ్రా' (హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ) వ్యవస్థకు జర్మనీ నియంత అడాల్ఫ్ హిట్లర్ స్ఫూర్తితో పేరు పెట్టానని ఆయన స్వయంగా చెప్పడమే ఈ వివాదానికి కారణమైంది. బెంగళూరులో నిన్న జరిగిన 'ది హిందూ' హడిల్ సదస్సులో మాట్లాడుతూ ఆయన ఈ సంచలన వ్యాఖ్యలు చేశారు.చెరువులు, ప్రభుత్వ ఆస్తుల ఆక్రమణలపై హైడ్రా ఏజెన్సీ తీసుకుంటున్న కఠిన చర్యలను సమర్థించుకుంటూ రేవంత్ రెడ్డి మాట్లాడారు. "హైడ్రా అనే పదం హిట్లర్‌కు చాలా ఇష్టమైనది.

వివరాలు 2లో

## విదేశీ శక్తుల చేతుల్లో కీలుబొమ్మలు కావద్దు.. భారత యువతకు నితిన్ నబిన్ పిలుపు!

- భారతీయ యువత ఎవరి మాటలకు లొంగబోదన్న నితిన్ నబిన్- దేశ పురోగతి యువత కష్టపడే తత్వంపైనే ఆధారపడి ఉందన్న బీజేపీ చీఫ్ - దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపు

(ప్రజా వీక్షణం)

భారత యువత విదేశాల్లో కూర్చున్న కొందరు వ్యక్తుల చేతుల్లో కీలు బొమ్మలుగా మారిందని, వారు ఎవరి మాటలకూ లొంగరని బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ పేర్కొన్నారు.

వివరాలు 2లో



## 26 లక్షలు స్టాక్ ఉందన్నారు.. ఉంటే చూపించండి

- బొగ్గు నిల్వలపై హరీశ్ రావు

(ప్రజా వీక్షణం)

రామగుండంలోని కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్‌లో బొగ్గు నిల్వలను పరిశీలించేందుకు వెళ్లిన మాజీ మంత్రులు, బీఆర్ఎస్ నేతల బృందాన్ని పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో బొగ్గు నిల్వలు ఉండి ఉంటే ఇక్కడ 200 మంది పోలీసులను పెట్టి మమ్మల్ని ఆపాల్సిన అవసరం లేదని ఈ సందర్భంగా హరీశ్ రావు అన్నారు.

వివరాలు 2లో





## హైదరాబాదులో చేప ప్రసాదం పంపిణీకి సర్వం సిద్ధం..

● రేపటి నుంచి ట్రాఫిక్ ఆంక్షలు

2 లో

## అవినీతిపై సీఎం విజయ్ ఉక్కుపాదం..


- 'టాస్మాక్'పై విజయ్ కీలక నిర్ణయం



(ప్రజా వీక్షణం)

మద్యం అమ్మకాల్లో లీకేజీలు, అనధికారిక 'పార్టీ ఫండ్' వసూళ్లను తక్షణమే అడ్డుకోవాలని ఆదేశం ఈ అక్రమ వసూళ్ల ద్వారా నెలకు రూ. 102 కోట్ల మేర ప్రభుత్వ ఖజానాకు గండి తమిళనాడు ముఖ్యమంత్రి, తమిళగ వెట్రి కళగం (ఎంఖ) అధినేత సి.జోసెఫ్ విజయ్ తన మార్క్ పాలనను ప్రారంభించారు.

వివరాలు 2లో



## మోదీ ఇచ్చిన వజ్రాన్ని సొంతం చేసుకోలేకపోయిన జిల్ బైడెన్..

● ఆత్మకథలో ఆసక్తికర విషయాల వెల్లడి

- ప్రధాని మోదీ బహూకరించిన ల్యాబ్-గ్రోన్ వజ్రంపై జిల్ బైడెన్ ఆసక్తి

(ప్రజా వీక్షణం)

భారత ప్రధాని నరేంద్ర మోదీ గతంలో తనకు బహూకరించిన ఒక అరుదైన వజ్రాన్ని తన వద్దే ఉంచుకోవాలని అనుకున్నానని, కానీ అమెరికా ప్రభుత్వ నిబంధనలు, దాని భారీ విలువల కారణంగా చివరికి దానిని వెనక్కి ఇచ్చేయాల్సి వచ్చిందని అమెరికా మాజీ ఫస్ట్ లేడీ డాక్టర్ జిల్ బైడెన్ (జీఅశ్రీశ్రీ దీఱఎవఅ) వెల్లడించారు.

వివరాలు 2లో

## రేవంత్ 'హిట్లర్' వ్యాఖ్యలపై కేటీఆర్ కౌంటర్


- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజం
- మీకు హిట్లరే స్ఫూర్తి అంటూ ఎద్దేవా
- మీ హంతక ఏజెన్సీ పేరు హైడ్రా అని విమర్శ
- బెంగళూరులో రేవంత్ చేసిన వ్యాఖ్యలకు కౌంటర్‌గా పోస్ట్

(ప్రజా వీక్షణం)

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. రేవంత్ రెడ్డికి హిట్లరే స్ఫూర్తి అని, ఆయన నియంతలను పూజిస్తారని ఆరోపించారు.



వివరాలు 2లో



## రేపు పశ్చిమ గోదావరి జిల్లాలో - సీఎం చంద్రబాబు పర్యటన

- రేపు పశ్చిమ గోదావరి జిల్లా సిద్ధాంతంలో సీఎం చంద్రబాబు పర్యటన
- 'మీ భూమి-మీ హక్కు' కార్యక్రమంలో రైతులకు పట్టాదారు పాస్‌పుస్తకాల పంపిణీ
- గడిచిన 6 నెలల్లో 26.46 లక్షల పాస్‌పుస్తకాలు అందజేసిన ప్రభుత్వం


(ప్రజా వీక్షణం)

ముఖ్యమంత్రి చంద్రబాబు రేపు (జూన్ 8) పశ్చిమ గోదావరి జిల్లాలో పర్యటించనున్నారు. భూ రికార్డుల ప్రక్షాళనలో భాగంగా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'మీ భూమి–మీ హక్కు' కార్యక్రమంలో ఆయన పాల్గొంటారు. ఆచంట నియోజకవర్గంలోని సిద్ధాంతం గ్రామంలో జరిగే ఈ సభలో రైతులకు కొత్త పట్టాదారు పాస్‌పుస్తకాలను ముఖ్యమంత్రి స్వయంగా అందజేస్తారు. అనంతరం రైతులతో ప్రత్యేకంగా సమావేశమై వారి అభిప్రాయాలు, సమస్యలు తెలుసుకుంటారు.

వివరాలు 2లో

## భారత్‌పై ఎలాన్ మస్క్ కీలక వ్యాఖ్యలు.. తగ్గుతున్న జననాల రేటుపై ఆందోళన

- గత దశాబ్దంలో సంతానోత్పత్తి రేటు 2.3 నుంచి 1.9కి తగ్గుదల- విద్యా, పట్టణీకరణ పెరగడమే ప్రధాన కారణమని పుణుల విశ్లేషణ
- భవిష్యత్తులో భారత జనాభా తగ్గుముఖం పట్టవచ్చని నివేదికల వెల్లడి




2

# బాపట్ల మునిసిపల్ కమీషనర్ గా ఎం.హాసిని బాధ్యతలు స్వీకరణ

బాపట్ల : జూన్ 7 (ప్రజా వీక్షణం)



బాపట్ల నూతన మునిసిపల్ కమీషనర్ గా మామిళ్లపల్లి హాసిని ఆదివారం బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...పట్టణంలో పారిశుద్ధ్యం,తాగునీటి సరఫరా మరియు వీధి దీపాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారిస్తానని పేర్కొన్నారు.ప్రజల సహకారంతో బాపట్ల పట్టణాన్ని పరిశుభ్రమైన మరియు అభివృద్ధి చెందిన పట్టణంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని తెలిపారు.ప్రజల సూచనలు మరియు ఫిర్యాదులకు ప్రాధాన్యత ఇస్తానని పేర్కొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

## - మునిసిపల్ కమీషనర్ ఎం.హాసిని

బాపట్ల : జూన్ 7 (ప్రజా వీక్షణం)


పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని బాపట్ల మునిసిపల్ కమీషనర్ మామిళ్లపల్లి హాసిని అన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు " ఆపరేషన్ క్లీన్ స్వీప్ " కార్యక్రమంలో భాగంగా ఆదివారం మునిసిపల్ కార్యాలయం ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కమీషనర్ ఎం.హాసిని పాల్గొని కార్యాలయ ఉద్యానవనంలో మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...హరిత వనం పెంపొందించడం,కార్యాలయ పరిసరాలను పరిశుభ్రంగా,ఆహ్లాదకరంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు.పరిశుభ్రతతో పాటు హరితాభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని,ప్రతి ఒక్కరూ తమ పరిసరాల్లో మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మేనేజర్ ఎం.చంద్రమోహన్,డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్.ఎస్.ఆర్. కృష్ణ రెడ్డి,అసిస్టెంట్ ఇంజనీర్ చల్లా శ్రీనివాసరావు,రెవిన్యూ అధికారి అబ్దుల్ జబ్బార్,శానిటరీ ఇన్స్పెక్టర్ చేవూరి కరుణ మరియు పురపాలక సంఘ సిబ్బంది పాల్గొన్నారు.





# ఆర్టీసీ బస్సులో ప్రయాణికుడు మృతి గుండెపోటుగా అనుమానం

బాపట్ల : జూన్ 7 (ప్రజా వీక్షణం)




బాపట్ల జిల్లాలో విషాద ఘటన చోటుచేసుకుంది.తెనాలి నుంచి ఒంగోలు వెళ్తున్న ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న ఓ వ్యక్తి ఆకస్మాత్తుగా అస్వస్థతకు గురై మృతి చెందాడు.అందిన సమాచారం మేరకు, మృతుడు బాపట్లలో బస్సు ఎక్కినట్లు తెలుస్తోంది.బస్సు చీరాల నుంచి ఒంగోలు వైపు ప్రయాణిస్తుండగా అతడి పరిస్థితి అనుమానస్పదంగా కనిపించడంతో అప్రమత్తమైన కండక్టర్ వెంటనే బస్సును చీరాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే వైద్యులు పరీక్షించగా అప్పటికే ఆ వ్యక్తి మృతి చెందినట్లు నిర్ధారించారు. ప్రాథమికంగా గుండెపోటుతో మృతి చెందినట్లు భావిస్తున్నప్పటికీ,పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.మృతుడి వద్ద ఎలాంటి గుర్తింపు పత్రాలు లభించాయా? మృతి చెందిన వ్యక్తి ఏ ప్రాంతానికి చెందిన వ్యక్తి? అనే అంశాలపై పోలీసులు విచారణ చేపట్టారు.మృతుడి వివరాలు తెలిసిన వారు సమీప పోలీసు స్టేషన్ ను లేదా చీరాల ప్రభుత్వ ఆసుపత్రి అధికారులను సంప్రదించాలని పోలీసులు కోరారు.

# రౌడీషీటర్లు ప్రవర్తన మార్చుకోకుంటే నగర బహిష్కరణ

## ఏలూరు వన్‌టౌన్ సీఐ రామకృష్ణ హెచ్చరిక

ఏలూరు రూరల్, జూన్ 7:(ప్రజా వీక్షణం)

శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని ఏలూరు వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ కె. రామకృష్ణ రౌడీషీటర్లను తీవ్రంగా హెచ్చరించారు. ఏలూరు రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లకు ఆయన ఆదివారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో కౌన్సిలింగ్ నిర్వహించారు.
ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ మాట్లాడుతూ.. రౌడీషీటర్లు తమ పాత నేర చరిత్రను విడిచిపెట్టి, సత్ప్రవర్తనతో జీవించాలని సూచించారు. సమాజంలో బాధ్యతాయుత పౌరులుగా మారి కుటుంబ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించుకోవాలని పిలుపునిచ్చారు.
పాత కక్షలు, గొడవలను కొనసాగించి శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే కొత్త చట్టాల ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేసి, జైలుకు పంపుతామని స్పష్టం చేశారు.
రౌడీషీటర్ల కదలికలపై బీట్ సిబ్బంది, ఇంటెలిజెన్స్ విభాగం నిరంతరం నిఘా ఉంచుతుందని.. చిన్న తప్పిదం చేసినా, అసాంఘిక శక్తులతో సంబంధాలు కలిగి ఉన్నా కఠిన చర్యలు తప్పవన్నారు.
అలాగే స్థానిక పోలీసుల ముందస్తు అనుమతి లేకుండా స్టేషన్ పరిధి దాటి ఇతర ప్రాంతాలకు వెళ్లరాదని, ప్రతి రౌడీషీటర్ స్థానిక పోలీస్ స్టేషన్‌లో విధిగా హాజరై సంతకం (నమోదు) చేయాలని ఆదేశించారు.
అంతేకాకుండా నిబంధనలు అతిక్రమిస్తే బైండోవర్ చర్యలు చేపడతామని, అవసరమైతే నగర బహిష్కరణ (నగర బహిష్కృతం) వంటి కఠిన నిర్ణయాలు కూడా తీసుకునేందుకు వెనుకాడబోమని హెచ్చరించారు.
ప్రజల ప్రశాంతతకు భంగం కలిగించే వారు ఎంతటి వారైనా సహించేది లేదు. రానున్న రోజుల్లో ఎలాంటి ఉద్రిక్తతలకు తావివ్వకుండా, జిల్లాలో ప్రశాంత వాతావరణాన్ని కాపాడేందుకు రౌడీషీటర్లు తమ ప్రవర్తన మార్చుకుని పోలీసులకు సహకరించాలని కె. రామకృష్ణ, వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ తెలిపారు.




# ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఆర్ధిక సహాయం

బాపట్ల : జూన్ 7 (ప్రజా వీక్షణం)

ఆపదలో ఉన్న వారిని ప్రతి ఒక్కరూ ఆదుకోవాలని ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ గౌరవ అధ్యక్షులు వేజెండ్ల శ్రీనివాసరావు అన్నారు.బాపట్ల పట్టణం తాడి పాపయ్య బజారుకు చెందిన కొట్టె రమణారావు కాలుకు గాయమై సెప్టిక్ కావడంతో మెరుగైన వైద్యం పొందడం కోసం వైద్య ఖర్చుల నిమిత్తం ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో ఆదివారం రమణారావుకు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా ఆర్గనైజేషన్ గౌరవ అధ్యక్షులు వేజెండ్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ.....కొట్టె రమణారావు కాలుకు గాయమై కాలుకు సెప్టిక్ కావడంతో మెరుగైన వైద్యం కోసం తమ ఆర్గనైజేషన్ సభ్యులు సహకారంతో మెరుగైన వైద్యం పొందడం కోసం కొంత ఆర్థిక సహాయం అందజేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్గనైజేషన్ అధ్యక్షులు బండ్రెడ్డి గోపి,కార్యదర్శి బత్తుల యజ్ఞ సురేష్,జోగి సువర్ణ రాజు,ఇనుపగోళ్ల రంగారావు,ఆర్గనైజేషన్ సభ్యులు పాల్గొన్నారు.



# ముమ్మరంగా కొనసాగుతున్న రోడ్డు రోడ్డు పనులు

దేవరకద్ర జూన్ 7 ప్రజా విక్షణం

దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో సి సి రోడ్డు పనులు కొనసాగుతున్నాయి. ఇంకా రెండు రోజులు అయితే రోడ్డు పనులు పూర్తి అవుతాయని కాంట్రాక్టర్ తెలిపారు. సిసి రోడ్డు వేయడం వల్ల గ్రామము ఒక కలగా కనిపిస్తుందని ప్రజలు అంటున్నారు. పాత గ్రామపంచాయతీ నుంచి కాలేజీ వరకు సిసి రోడ్డు వేయడం జరిగిందని అధికారులు తెలిపారు. ఈ పనులను ఎప్పటికప్పుడు మున్సిపల్ చైర్ పర్సన్ అధికారులు సందర్శించడం జరిగింది.





# కల్లూరు అమ్మవారికి ఒడి బియ్యం నింపిన ఆర్యవైశ్య సంఘం నారీమణులు

దేవరకద్ర జూన్ 7 ప్రజా వీక్షణం



అధిక జ్యేష్ఠ మాసం సందర్భంగా 33 దేవతలకు ఒడి బియ్యం నింపే కార్యక్రమంలో భాగంగా ఆదివారం కల్లూరు అమ్మవారికి ఆర్యవైశ్య సంఘం మహిళలు ఒడి నింపే కార్యక్రమం నిర్వహించారు. దేవరకద్ర మండల ఆర్యవైశ్య సంఘం నారీమణులు మహాలక్ష్మి అమ్మవారికి ఒడిబియ్యం నింపారు. జేష్ట అధికమాసం ముగిసే వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని జిల్లా ఆర్యవైశ్య సంఘం మహిళా అధ్యక్షురాలు మంజుల రాణి తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ఆర్యవైశ్య సంఘం నారీమణులు పాల్గొన్నారు.





# భాష్యం రామకృష్ణను సన్మానించిన తిరువీధుల

బాపట్ల : జూన్ 7 ( ప్రజా వీక్షణం )

ఆదివారం గుంటూరు నగరంలోని భాష్యం రామకృష్ణ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ తరపున రాజ్యసభ సభ్యులుగా ఎన్నికవుతున్న భాష్యం రామకృష్ణను టీడీపీ రాష్ట్ర నాయకులు,యానాది హక్కుల పోరాట సమితి అధ్యక్షులు తిరువీధుల శంకర్ ప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువా మరియు పుష్పగుచ్ఛంతో సన్మానించారు.ఈ సందర్భంగా శంకర్ ప్రసాద్ మాట్లాడుతూ.....స్నేహశీలి,నిగర్వి,అందరికి అందుబాటులో ఉంటూ,సేవా కార్యక్రమాల్లో ముందుండి,విద్యావేత్త అయిన భాష్యం రామకృష్ణ ను టీడీపీ తరపున నియమించిన టీడీపీ అధినేత,ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,టీడీపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్,రాష్ట్ర మంత్రి నారా లోకేష్ మరియు టీడీపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు లకు కృతజ్ఞతలు తెలియజేశారు.



ప్రజావీక్షణం
దినపత్రిక

# పొగాకు రైతులకు కిలోకు రూ.360 గిట్టుబాటు ధర కల్పించాలి
## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే జోక్యం చేసుకోవాలి
### - ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు బి. బలరాం

జీలుగుమిల్లి, జూన్ 07 (ప్రజావీక్షణం)

ఏలూరు జిల్లాలో పొగాకు రైతులు తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకు పోయారని, ప్రస్తుతం జరుగుతున్న పొగాకు వేలంల్లో కిలోకు రూ. 200 కూడా రాని దుస్థితి నెలకొందని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు బి. బలరాం ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివారం మండల కేంద్రంలో సోయం గంగులు ప్రజా సంఘాల కార్యాలయంలో రైతు సంఘం మండల కార్యదర్శి సిరిబత్తుల సీతారామయ్య అధ్యక్షతన ముఖ్యులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు బి. బలరాం మాట్లాడుతూ పొగాకు రైతులు పెట్టుబడుల కోసం అధిక వడ్డీలకు అప్పులు చేసి పంట సాగు చేస్తున్నారని గుర్తు చేశారు.రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక తీవ్ర నష్టాలు ఎదుర్కొంటున్నారని ఆయన పేర్కొన్నారు.గత సంవత్సరం 360పైబడి పొగాకు కొనుగోలు చేసారని ప్రస్తుతం 200-240 మధ్యలో కొనుగోలు చేస్తున్నారని దీని ప్రభావం రైతులపై చూపుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.పొగాకు ఉత్పత్తి వ్యయాలు గణనీయంగా పెరిగిన నేపథ్యంలో రైతులకు కనీసం కిలోకు సగటున రూ.360 పైబడిన ధర లభించేలా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం, స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్ (రాజ), పొగాకు బోర్డు తక్షణమే స్పందించి రైతులకు న్యాయం చేయాలని కోరారు.

ఒకవైపు పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలు నిరంతరం పెరుగుతుండగా, మరోవైపు ఎరువుల ధరలు కూడా విపరీతంగా పెరిగాయని అన్నారు. ముఖ్యంగా యూరియా ధరలు కిలోకు రూ.6 నుండి రూ.15 వరకు పెరగడం రైతులపై అదనపు భారంగా మారిందని విమర్శించారు.

రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధర (మీగా) కల్పించకపోతే భూమినే నమ్ముకొని జీవిస్తున్న రైతాంగం కష్టాలు ఎలా తీరుతాయని ప్రశ్నించారు. వ్యవసాయం లాభసాటి కాకపోవడంతో రైతులు తీవ్ర నిరాశకు గురవుతున్నారని తెలిపారు.

అలాగే ప్రస్తుతం అమలులో ఉన్న యూరియా పంపిణీ విధానంలో మార్పులు చేసి, కార్డుల ఆధారంగా కాకుండా నేరుగా పంటలు సాగు చేస్తున్న రైతులకు యూరియా అందించే విధానం చేపట్టాలని కోరారు. దీనివల్ల సన్నకారు, చిన్నకారు మరియు కౌలు రైతులకు ఎక్కువ




ప్రయోజనం చేకూరుతుందని అన్నారు.

రైతాంగాన్ని ఆదుకునే దిశగా ప్రభుత్వాలు వెంటనే చర్యలు తీసుకొని, పొగాకు రైతులకు గిట్టుబాటు ధర, ఎరువుల ధరల నియంత్రణ, వ్యవసాయానికి అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించాలని బి. బలరాం ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం 23వరాష్ట్ర మహాసభలు జూలై 3,4,5తేదీలలో ఏలూరులో జరుగుతున్నాయని 3వ తేదిన వేలాది మంది రైతుల భారీ ప్రదర్శన ర్యాలీ బహిరంగ సభ జరుగుతుందని ఈ మహాసభలకు జాతీయ నాయకులు హాజరవుతారని అన్నారు. 4,5తేదీలలో డిసిఎంసి హాల్ నందు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల నుంచి అన్ని పంటల రైతులు మహాసభలలో పాల్గొంటారని ఆయన తెలిపారు.మూడు రోజుల పాటు ఏలూరు లో జరిగే రైతు రాష్ట్ర మహాసభలను విజయవంతం కోసం ప్రతీ ఒక్కరు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు తెల్లం రామకృష్ణ,జిల్లా సహాయ కార్యదర్శి కారం భాస్కర్, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గూడెల్లీ వెంకట్రావు, సీఐటీయూ మండల కార్యదర్శి చిట్టిబొమ్మ కొండలరావు తదితరులు పాల్గొన్నారు..

# కాంగ్రెస్ నాయకుడు కుమార్తె పుట్టు చీర కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు

దేవరకద్ర జూన్ 7 ప్రజా వీక్షణం

మండల పరిధిలోని కోయిల్ సాగర్ గ్రామంలో సీనియర్ కాంగ్రెస్ యూత్ నాయకులు చందు గౌడు ఆదివారము కుమార్తె పుట్టు చీర కార్యక్రమంలో హైకోర్టు న్యాయవాది బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు మందడి సరోజిరెడ్డి , పాల్గొన్నారు. చందు గౌడు కూతుర్ని ఆయన ఆశీర్వదించారు. అలాగే ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# బాలప్ప కుమార్తె పుట్టు చీర కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సోదరుడు

దేవరకద్ర జూన్ 7 ప్రజా వీక్షణం

మండల కేంద్రంలోని కాంగ్రెస్ కార్యకర్త బాలప్ప కుమార్తె పుట్టు చీర కార్యక్రమంలో ఆదివారం స్థానిక ఎమ్మెల్యే సోదరుడు భాస్కర్ రెడ్డి, పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గోవర్ధన్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ యుగంధర్ రెడ్డి, అంజన్ కుమార్ రెడ్డి, బీరప్ప, జక్కి, రాజు, తదితరులు పాల్గొన్నారు.



# ఆగిపోయిన ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణాన్ని తక్షణమే చేపట్టాలి: సీపీఎం డిమాండ్

నరసాపురం, జూన్ 7:(ప్రజా వీక్షణం)

ఏలూరు జిల్లా టీ. నరసాపురం మండలం బొర్రంపాలెం గ్రామ పరిధిలో ప్రతిపాదిత ప్రభుత్వ ఆరు పడకల ఆసుపత్రి నిర్మాణ పనులను తక్షణమే ప్రారంభించాలని సీపీఎం మండల కమిటీ డిమాండ్ చేసింది. ఆసుపత్రి నిర్మాణం కోసం బొర్రంపాలెంకు చెందిన పొట్టేళ్ల మురళీకృష్ణ చేపట్టిన ఉద్యమానికి సీపీఎం నాయకులు తమ పూర్తి మద్దతును, సంఘీభావాన్ని ప్రకటించారు.

ఈ సందర్భంగా సీపీఎం నాయకులు విలేకరులతో మాట్లాడుతూ.. బొర్రంపాలెం పంచాయతీ పరిధిలో ప్రజా శ్రేయస్సు కోసం 2021లో ఈ ఆసుపత్రికి శంకుస్థాపన చేశారని గుర్తు చేశారు. అయితే, పునాది దశలోనే పనులు నిలిచిపోవడం వెనుక పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని వారు ఆరోపించారు.

కబ్జాకు గురైన ఆసుపత్రి భూములు నిర్మాణం అర్థాంతరంగా ఆగిపోవడమే కాకుండా, ఆసుపత్రి కోసం కేటాయించిన ప్రభుత్వ భూమిలో సగానికి పైగా స్థలం కబ్జాకు గురైందని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల ఆరోగ్యానికి సంబంధించిన ఇంతటి కీలకమైన విషయంలో అధికారులు, ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదన్నారు.

అలాగే కబ్జాదారుల చేతుల్లోకి వెళ్లిన ఆసుపత్రి స్థలాన్ని తక్షణమే స్వాధీనం చేసుకోవాలి. నిలిచిపోయిన ఆరు పడకల ఆసుపత్రి నిర్మాణ పనులను



యుద్ధప్రాతిపదికన ప్రారంభించాలి.

స్థానిక ఎంపీ, ఎమ్మెల్యేలు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ఈ సమస్యను పరిష్కరించాలి.

ప్రజల ప్రాణాలతో ముడిపడి ఉన్న ఆసుపత్రి నిర్మాణం పూర్తయ్యే వరకు, పొట్టేళ్ల మురళీకృష్ణ ఆధ్వర్యంలో సాగుతున్న ఈ పోరాటానికి తమ మద్దతు కొనసాగుతుందని సీపీఎం నాయకులు స్పష్టం చేశారు.

# కీసర సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం సెక్యూరిటీ గార్డు దుర్మరణం

మొగులూరు, జూన్ 7 (ప్రజావీక్షణం):



ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల మండలం కీసర సమీపంలో జాతీయ రహదారిపై ఆదివారం ఒక ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు.

పోలీసులు మరియు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... మొగులూరు గ్రామానికి చెందిన బంకా వెంకటేశ్వరరావు కీసర స్వర్ణ టోల్ వే లో సెక్యూరిటీ గార్డుగా విధులు నిర్వర్తిస్తున్నాడు. ఆదివారం ఆయన తన ద్విచక్ర వాహనంపై కీసర ఇన్వెంటర్ కెమికల్స్ కంపెనీ సమీపంలోని జాతీయ రహదారిపై వెళ్తుండగా, వెనుక నుండి అతివేగంగా వచ్చిన ఒక ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు బైక్‌ను బలంగా ఢీకొట్టింది.బస్సు ఢీకొట్టిన తీవ్రతకు వెంకటేశ్వరరావుకు బలమైన గాయాలవ్వడంతో ఆయన అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. సమాచారం అందుకున్న కంచికచర్ల పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నందిగామ ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని, ప్రమాదానికి కారణమైన బస్సు డ్రైవర్‌పై దర్యాప్తు జరుపుతున్నారు. సెక్యూరిటీ గార్డు మృతితో మొగులూరు గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి.




# రూ.39 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు భూమిపూజ నిర్వహించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

(ప్రజాసాక్షి) జూన్ 07, పినపాక ప్రతినిధి.


మణుగూరు మండలంమణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని గాంధీ బొమ్మ సెంటర్ వద్ద రూ.39 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు భూమిపూజ నిర్వహించి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, మణుగూరు పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యాలు కల్పించేందుకు, పట్టణంలో మౌలిక వసతులను మరింత బలోపేతం చేసేందుకు సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.గాంధీ బొమ్మ సెంటర్ ప్రాంతంలో ఈ రోడ్డు నిర్మాణం పూర్తయిన తర్వాత ప్రజల రాకపోకలు మరింత సులభతరం అవుతాయని, వర్షాకాలంలో ఎదురయ్యే ఇబ్బందులు తగ్గుతాయని ఎమ్మెల్యే అన్నారు. అభివృద్ధి పనులను నాణ్యతతో, వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, ఏఈ సత్య, వర్క్ ఇన్‌స్పెక్టర్ కోటేశ్వరరావు, శానిటరీ జవాన్ నరేందర్ పాల్గొన్నారు.అలాగే కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పీరినాకి నవీన్, టౌన్ అధ్యక్షులు శివ సైదులు, దొబ్బల వెంకటప్పయ్య, మైనారిటీ అధ్యక్షులు రహీం భాషా, 14వ వార్డు అధ్యక్షులు దుగ్గంపూడి ఈశ్వర్ రెడ్డి, నాయకులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# పట్టు చీర కార్యక్రమంలో పాల్గొన్న - మాజీ ఎమ్మెల్యే

దేవరకద్ర జూన్ 7 ప్రజా వి క్షణం

మండల పరిధిలోని బసవయా పల్లి గ్రామ శివారులో ఉన్న భవాని రిసార్ట్లో ఆదివారము మండల పరిధిలోని జీనుగురాల గ్రామానికి చెందిన రాఘవేందర్ రమాదేవి కూతురి పుట్టు చీర కార్యక్రమంలో స్థానిక మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి, పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల బి ఆర్ఎస్ పార్టీ నాయకులు. శ్రీకాంత్ యాదవ్, ఆంజనేయులు, వెంకటరములు,సత్యం సాగర్, కొండల్, బాలరాజ్, కర్ణాకర్, రామస్వామి, తిరుపతయ్య, గౌడు, తదితరులు పాల్గొన్నారు.





# ఈదురు గాలులకు విరిగిన చెట్లు వెంటనే స్పందించిన అక్కన్నపేట పోలీసులు

హుస్నాబాద్, (ప్రజా వీక్షణం)

హుస్నాబాద్ నుండి అక్కన్నపేట మండలానికి వెళ్లే ప్రధాన రహదారిలోని జనగామ క్రాస్ వద్ద ఆదివారం సాయంత్రం ఈదురు గాలులతో కూడిన వర్షం కారణంగా చెట్లు విరిగి రోడ్డుపై పడటంతో వాహన రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.సమాచారం అందుకున్న వెంటనే అక్కన్నపేట పోలీస్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని ట్రాక్టర్ డోజర్ సహాయంతో రోడ్డుపై పడిన చెట్లను తొలగించారు. అనంతరం ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించి వాహనాల రాకపోకలను పునరుద్ధరించారు. వర్షం కారణంగా ఏర్పడిన సమస్యను తక్షణమే పరిష్కరించి ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టిన అక్కన్నపేట పోలీస్ సిబ్బందిని స్థానికులు, వాహనదారులు అభినందించారు. పోలీసులు వేగంగా స్పందించి రహదారిపై పడిన చెట్లను తొలగించడంతో ప్రమాదం తప్పిందని ప్రయాణికులు పేర్కొన్నారు.

ప్రజావీక్షణం దినపత్రిక

GENERAL NEWS

08 సోమవారం, జూన్ 2026



www.prajaveekshanam.in

# రామచంద్రపూర్ కాలనీలో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన నగర మేయర్ కొలగాని శ్రీనివాస్

**కరీంనగర్ (ప్రజా వీక్షణం)**


కరీంనగర్ నగర పాలక సంస్థ పరిధిలోని 12వ డివిజన్ రామచంద్రపూర్ కాలనీలో రూ.17 లక్షల మున్సిపల్ సాధారణ నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగరంలోని అన్ని డివిజన్లలో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తూ అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతంగా అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యాలు అందించేందుకు సీసీ రోడ్లు, డ్రైనేజీలు మరియు ఇతర అభివృద్ధి పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు.రామచంద్రపూర్ కాలనీ ప్రజల దీర్ఘకాలిక అవసరమైన ఈ సీసీ రోడ్డు నిర్మాణం పూర్తయిన అనంతరం రాకపోకలు సులభతరం కావడంతో పాటు స్థానికులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని మేయర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ వై సునీల్ రావు, కార్పొరేటర్ చొప్పరి జయశ్రీ వేణు, ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు, స్థానిక నాయకులు మరియు కాలనీవాసులు పాల్గొన్నారు



# మద్దిశెట్టి సామేలు దాఖలు చేసిన ఆర్టీఐ ఫిర్యాదుపై తెలంగాణ సమాచార కమిషన్ స్పందన సంబంధిత అధికారులకు నోటీసులు జారీ

**భద్రాద్రి బ్యూరో (ప్రజా వీక్షణం) జూన్ 7**

తెలంగాణ రాష్ట్ర భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం సరోజనపురం గ్రామానికి చెందిన ఎన్సీపీ పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు, తెలంగాణ ఆంధ్రప్రదేశ్ ఒడిశా రాష్ట్రాల ఇన్‌చార్జ్ మద్దిశెట్టి సామేలు దాఖలు చేసిన ఆర్టీఐ ఫిర్యాదుపై తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషన్ స్పందించింది.ఫిర్యాదు నెం. 4490/ఏ ఆర్/2025 కు సంబంధించి తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషన్, హైదరాబాద్ ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లా కలెక్టర్ కార్యాలయం ద్వారా సంబంధిత అధికారులకు నోటీసులు జారీ చేయబడినట్లు అధికారిక పత్రాల ద్వారా వెల్లడైంది.ఈ వ్యవహారంలో సత్తుపల్లి తహసీల్దార్ కార్యాలయానికి చెందిన ప్రజా సమాచార అధికారిని (పీ ఐ ఓ) పూర్తి వివరాలతో కూడిన అఫిడవిట్, సంబంధిత రికార్డులతో సమాచార కమిషన్ విచారణకు హాజరు కావాలని ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం.ప్రజలకు సమాచారం హక్కు చట్టం కింద సమాచారం అందించడం ప్రతి ప్రభుత్వ శాఖ బాధ్యత అని, ప్రజల హక్కుల పరిరక్షణ కోసం తాను చట్టబద్ధంగా పోరాటం కొనసాగిస్తున్నట్లు మద్దిశెట్టి సామేలు తెలిపారు.ప్రభుత్వ శాఖల్లో పారదర్శకత, జవాబుదారీతనం పెరగడానికి ఆర్టీఐ చట్టం ఎంతో.ఉపయోగపడుతుందని, ప్రజలు తమ హక్కుల కోసం చట్టబద్ధ మార్గాల్లో ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు.మద్దిశెట్టి సామేలుజాతీయ కార్యవర్గ సభ్యులు ఎన్ వై సి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ & ఒడిశా రాష్ట్రాల ఇన్‌చార్జ్ ఎన్సీపీ పార్టీ ఎన్డీఏ మహాకూటమి



GOVERNMENT OF TELANGANA
OFFICE OF THE COLLECTOR & DISTRICT MAGISTRATE:KHAMMAM
Present:Sri Divakara TS. I.A.S.,

File No.DCO/C3/RTIA/ /2026
Complaint No.4490/SIC-AR/2025,
Dated: .05.2026

From:
PIO & First Appellate Authority,
District Revenue Officer, Khammam.

To:
Public Information Officer
O/o Tahsildar ,Sathupally.

Sir/Madam,

Sub: RTI Act 2005 — Khammam District — Notice in Complaint No.4490/SIC-AR/2025, dated:06.05.2026 Issued to PIO, O/o District Collector, Khammam- Appeal filed by Sri.Maddisetti. Samuel — Attend the hearing on 03.06.2026 along with written affidavit Regarding.

Ref: Section Officer, Hon'ble Telangana State Information Commission, Hyderabad, Notice on Complaint No.4490/SIC-AR/2025, Dated:06.05.2026

*****

It is to inform that, in the reference cited, the Hon'ble Telangana Information Commission, Hyderabad has issued Notice to the PIO & First Appellate Authority O/o District Collector, Khammam to attend before the 2nd Appellate Authority on 10.30 AM, regarding appeal application filed by Sri.V.Nageswara Rao.

On perusal of the notice it is notice that, the Public Information Officer O/o Tahsildar, Sathupalli.

Therefore, the copy of notice is enclosed herewith, as per the directions of Hon'ble RTI Commission. It is requested to prepare the written affidavit containing all points as directed in full shape and attend the hearing on 03.06.2026 along with connected record before Hon'ble Telangana Information Commission, Hyderabad without fail.


Please treat this as "MOST URGENT"

Yours faithfully,
PIO & First Appellate Authority
District Revenue Officer,
O/o District Collector, Khammam

Copy to
1. The Section Officer, Hon'ble Telangana Information Commission, Samachara Hakku Bhavan, D.No.5-4-399, 4 Stored Commercial Complex, Housing Board Building, Mojam Jahi Market, Hyderabad – 500001 for kind information.
2. Sri.Maddisetti.Samuel,H.No.1-51,Sarojanapuram(V),Dammapeta,Bhadrari Kothagudem District-507306.

# ఇన్ సర్వీస్ టీచర్లకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలి

**గంపలగూడెం, (ప్రజా వీక్షణం)**



ఇన్ సర్వీస్ టీచర్లకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని పి ఆర్ టి యు ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు షేక్ నవాబ్ జాని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .ఆదివారం నాడు గంపలగూడెంలో నవాబ్ జాని విలేకరులతో మాట్లాడుతూ టెట్ నుండి ఉపాధ్యాయులకు మినహాయింపు ఇచ్చే విధంగా చట్ట సవరణ చేసేలా రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి ఉపాధ్యాయుల మనో భావాలను గౌరవించవలసినదిగా కోరారు. టెట్ ఒక్కటి ప్రపంచంలో బోధన అర్హతకు ప్రామాణికం కాదని, స్వాతంత్రం వచ్చి సుమారు 8 దశాబ్దాలు కావస్తున్న మన దేశంలో ఉపాధ్యాయులకు ఎటువంటి టెట్ అర్హత లేకుండానే ఇప్పటివరకు బోధన చేశారని అయినప్పటికీ మంచి ఫలితాలే సాధించారని తెలిపారు. ప్రభుత్వ ఇతర శాఖల ఉద్యోగులకు లేనటువంటి ఇన్ సర్వీస్ పరీక్షలు మూడు సంవత్సరాల అర్హత సాధించకపోతే ఉద్యోగ విరమణ చేయాలి అనే విధానం కేవలం ప్రభుత్వ ఉపాధ్యాయుల కు మాత్రమే ఎందుకని ప్రశ్నించారు. ఇలాంటి విధానాలను ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తిరువూరు పాల్గొన్నారు.

# స్కూల్ స్థాయిలోనే ‘సివిల్స్’ అవగాహన!

## - అక్షర స్కూల్ కరస్పాండెంట్ అర్చనా చౌదరి వెల్లడి

## - ఉచిత డిజిటల్ బోధనతో ఐఏఎస్, ఐపీఎస్‌లపై శిక్షణ

## - ‘ ఇండియన్ ఎడ్యుకేషన్ సమిట్’లో జాతీయ అవార్డు కైవసం

**ఏలూరు జూన్ 7:(ప్రజా వీక్షణం)**

నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు చిన్నతనం నుంచే ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకునేలా సరికొత్త విద్యా విధానాన్ని అందిస్తున్నామని ఏలూరు లోని ‘అక్షర స్కూల్’ కరస్పాండెంట్ అర్చనా చౌదరి తెలిపారు. ఆదివారం పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. తల్లిదండ్రులపై ఎలాంటి అదనపు ఫీజుల భారం, విద్యార్థులపై ఒత్తిడి లేకుండా క్లాస్‌రూమ్‌లోనే ఉచితంగా ఐఏఎస్, ఐపీఎస్ లపై అవగాహన కల్పించడమే తమ ధ్యేయమన్నారు.

అలాగే పాఠశాల చైర్మన్ జవ్వాజి సురేంద్ర కుమార్ నేతృత్వంలో విద్యార్థుల కలను సాకారం చేసేందుకు ఈ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని పేర్కొన్నారు. సమాజంలో అత్యున్నత స్థానాలైన సివిల్ సర్వెంట్లు ప్రజలకు చేసే సేవలు, సమాజంపై వాటి ప్రభావం గురించి చిన్న వయసు నుంచే విద్యార్థులకు పూర్తి అవగాహన కల్పిస్తున్నామని వివరించారు.

కేవలం పుస్తక పరిజ్ఞానానికే పరిమితం కాకుండా, ప్రతి అంశాన్ని విద్యార్థులకు డిజిటల్ రూపంలో, ప్రాక్టికల్ విధానంలో బోధిస్తున్నాం. దీనివల్ల విద్యార్థుల్లో సృజనాత్మకతతో పాటు నాయకత్వ లక్షణాలు మెరుగవుతాయని కరస్పాండెంట్ అర్చనా చౌదరి తెలిపారు.

ప్రస్తుతం కార్పొరేట్ విద్యాసంస్థలు ఒలింపియాడ్, ఐఐటీ కోర్సులపైనే దృష్టి పెడుతున్నాయని.. కానీ స్కూల్ స్థాయిలోనే సివిల్ సర్వీసెస్ అవేర్‌నెస్ కార్యక్రమాలను ఉచితంగా ప్రవేశపెట్టిన ఏకైక పాఠశాల తమ ‘అక్షర స్కూల్’ మాత్రమేనని ఆమె గర్వంగా ప్రకటించారు. ఏలూరు జిల్లాలోనే ఈ తరహా విద్యా విధానాన్ని మొట్టమొదటిసారిగా తామే ప్రారంభించామని వెల్లడించారు.



**జాతీయ స్థాయి గుర్తింపు**


విద్యార్థులను ఉన్నత అధికారులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో పాఠశాల యాజమాన్యం తీసుకున్న ఈ ప్రత్యేక చొరవకు జాతీయ స్థాయి గుర్తింపు లభించిందని ఆమె తెలిపారు. ఈ నెల 4వ తేదీన చెన్నైలో జరిగిన ప్రతిష్టాత్మక ‘ఇండియన్ ఎడ్యుకేషన్ సమిట్’లో తమ పాఠశాలకు నేషనల్ అవార్డు దక్కిందని సంతోషం వ్యక్తం చేశారు. విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాదులు వేయడమే అక్షర స్కూల్ మేనేజ్‌మెంట్ ఆశయమని స్పష్టం చేశారు.

**ఈ విలేకరుల సమావేశంలో అక్షర స్కూల్ ఇన్‌చార్జులు కిరణ్, లలితతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.**

# బీఎల్‌ఏల సమర్థతతోనే కాంగ్రెస్ విజయావకాశాలు మెరుగుపడతాయి..

## - ఎన్నికల వ్యవస్థపై బీఎల్‌ఏలు పూర్తి అవగాహన కలిగి ఉండాలి.... ఆత్రం సుగుణక్క





**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా జూన్ 07 (ప్రజా వీక్షణం న్యూస్)**

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ బూత్ స్థాయిలో పార్టీని బలోపేతం చేయడంలో బీఎల్‌ఏల పాత్ర అత్యంత కీలకమని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క అన్నారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం కాగజ్‌నగర్ పట్టణంలోని రన్ గ్రాండ్ హోటల్‌లో సిర్పూర్–కాగజ్‌నగర్ నియోజకవర్గానికి చెందిన బీఎల్‌ఏల కోసం నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో ఎమ్మెల్సీ దండే విట్టల్ తో కలిసి సుగుణక్క పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎన్నికల నిర్వహణలో చోటుచేసుకుంటున్న మార్పులు, ఎన్నికల సంఘం నిబంధనలు, ఓటరు జాబితాల నిర్వహణ వంటి అంశాలపై ప్రతి బీఎల్‌ఏ స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఇంటింటికీ వెళ్లి అర్హులైన ప్రతి ఒక్కరినీ ఓటరుగా నమోదు చేయించడం, ఓటరు జాబితాలోని లోపాలను గుర్తించి సరిదిద్దడం వంటి బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని కోరారు.

రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీ శ్రేణులు ఇప్పటి నుంచే క్షేత్రస్థాయిలో చురుకుగా పనిచేయాలని, బీఎల్‌ఏలు పార్టీకి కళ్లూ చెవుల్లా వ్యవహరించాలని ఆమె పేర్కొన్నారు.బూత్ స్థాయిలో పటిష్టమైన వ్యవస్థ ఏర్పడితేనే కాంగ్రెస్ పార్టీ విజయానికి బలమైన పునాది పడుతుందని అన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మోహన్, నరేష్ రాథోడ్‌లు బీఎల్‌ఏలకు శిక్షణ అందించారు. ఓటరు జాబితా సవరణలు, ఫారమ్‌ల వినియోగం, ఎన్నికల ప్రక్రియలో అనుసరించాల్సిన విధివిధానాలపై వారు సవివరంగా వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ అనిల్ కుమార్, డీసీసీ ప్రధాన కార్యదర్శి దుర్గం జానకి రామ్,మాలి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శ్యామ్ రావు,మాజీ మున్సిపల్ చైర్మెన్ దస్తగిరి,మున్సిపల్ కౌన్సిలర్ లు, డిసిసి కార్యవర్గ సభ్యులు, పలు మండలాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించిన కొండబాల

**ఖమ్మం బ్యూరో (ప్రజా వీక్షణం) జూన్ 7**

ఖమ్మం నగర తెలుగుదేశం నాయకులు మల్లెంపాటి రాము నాయనమ్మ మల్లెంపాటి సరోజనమ్మ దశదిన కార్యక్రమం ఖమ్మం నగరం లోని వారి స్వగృహంలో జరిగినది అట్టి కార్యక్రమానికి హాజరై వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటంబసభ్యులను పరామర్శించిన జిల్లా తెలుగుదేశం నాయకులు కొండబాల కరుణాకర్ , రాయలకోటేశ్వరరావు, గడిపూడి వెంకటేశ్వరరావు , చావా కోటేశ్వరరావు , కర్ణాటి అశ్వనీకుమార్ , నల్లమోతు సత్యనారాయణ , బోడేపూడి రవి, మల్లెంపాటి లహరిన్ తదితరులు పాల్గొన్నారు



# రాహుల్ ‘ఆర్థిక సునామీ‘ వ్యాఖ్యలను ఖండించిన తుమ్మల శ్రీనివాస్

**బయ్యారం (ప్రజా వీక్షణం) జూన్ 7.**



దేశంలో త్వరలో ‘ఆర్థిక సునామీ‘ రాబోతోందని,ప్రభుత్వం ఎమర్జెన్సీ తరహా పరిస్థితులను ప్రకటించవచ్చని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలను బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి తుమ్మల శ్రీనివాస్ రావు తీవ్రంగా ఖండించారు.ఇవి కేవలం ప్రజల్లో భయాన్ని సృష్టించే ప్రయత్నాలని,భారత ఆర్థిక వ్యవస్థ ప్రపంచ సవాళ్లను తట్టుకుని పటిష్ఠంగా ఉందని స్పష్టం చేశారు.గతంలో దేశాన్ని ఆర్థిక ఒత్తిళ్ల నుంచి కాంగ్రెస్ పార్టీ కాపాడిన వ్యవస్థలను బీజేపీ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని రాహుల్ ఆరోపించారు.రాహుల్ వ్యాఖ్యలు తప్పు మాత్రమే కాదు,ఇది కచ్చితంగా ప్రజల్లో భయాన్ని వ్యాప్తి చేయడమేనని తుమ్మల శ్రీనివాస్ విమర్శించారు.గత దశాబ్ద కాలంలో ఆర్థిక,రక్షణ వ్యవస్థలను బీజేపీ బలోపేతం చేసిందని గుర్తు చేశారు.పెరుగుతున్న విద్యుత్ వినియోగం,వాహన అమ్మకాలు,ద్రవ్యోల్బణం అదుపులో ఉండటం,భారీ విదేశీ మారక నిల్వలు వంటివి దేశ ఆర్థిక పటిష్టతకు నిదర్శనమని శ్రీనివాస్ పేర్కొన్నారు.సునామీ 2013లో వచ్చిందని ఇప్పుడు కాదని వ్యంగ్యంగా అన్నారు.కాంగ్రెస్ ఈ దేశంలో వినాశనాన్ని సృష్టిస్తే,బీజేపీ దృఢంగా ముందుకు సాగుతోందని అన్నారు.రాహుల్ గాంధీకి ఆయన నాయనమ్మ ఇందిరా గాంధీ విధించిన 1975 ఎమర్జెన్సీని గుర్తులేదా అన్నారు.ప్రధాని నరేంద్ర మోదీ ప్రజాస్వామ్యానికి కట్టుబడి ఉన్నారని వారు తెలిపారు.రాహుల్ పదేపదే ఇలాంటి హెచ్చరికలు చేస్తూ దేశంలో అస్థిరత సృష్టించాలని చూస్తున్నారని తుమ్మల శ్రీనివాస్ తీవ్రంగా విమర్శించారు.

ప్రజావీక్షణం

దినపత్రిక


# కూటమి ప్రభుత్వాన్ని, నాయకులను విమర్శించే అర్హత వైకాపా నాయకులకు లేదు

## - జనసేన మండల అధ్యక్షుడు అడపా ప్రసాద్

**తాడేపల్లిగూడెం ప్రతినిధి జూన్ 7 (ప్రజా వీక్షణం)**

కూటమి ప్రభుత్వాన్ని గానీ, నాయకులను గానీ విమర్శించే అర్హత వైకాపా నాయకులకు లేదనిజనసేన తాడేపల్లి గూడెం మండల అధ్యక్షుడు అడపా ప్రసాద్ తీవ్రంగా మండి పడ్డారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్ళు పూర్తయిన నేపద్యాన్ని పురస్కరించుకుని జనసేన మండల అధ్యక్షుడు అడపా ప్రసాద్ ఆధ్వర్యంలో మండలంలోని జగన్నాథపురంలో ఆదివారం విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు జనసేన నాయకులు మాట్లాడుతూ గత ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రం సర్వ నాశనమైపోయిందని, ఎక్కడా తట్ట మట్టి వేసిన పరిస్థితి లేకపోవటంతో రహదారులన్నీ నరకప్రాయాన్ని తలపించాయన్నారు. అధికారం చేపట్టిన రెండేళ్ల వ్యవధిలోనే రహదారులను అద్దాన్ని తలపించేలా తీర్చిదిద్దిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ప్రజల్లో గుర్తింపు తెచ్చుకోవాలనే ఉద్దేశ్యంతో వైకాపా నాయకులు కూటమి ప్రభుత్వంపై అవాకులు, చవాకులు పేలితే సహించేది లేదన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం మేరకు పింఛన్ రూ 4 వేలు, తల్లికి వందనం పేరుతో ఎంతమంది పిల్లలున్నా ఒక్కొక్కరికి రూ 15 వేలు, అన్నదాత సుఖీభవ పథకం కింద రైతులకు ఏటా మూడు దపాలుగా రూ 20 వేలు చొప్పున అందజేస్తున్నారని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యంతోపాటు 3 గ్యాస్ సిలిండర్లను ఇస్తున్నారని చెప్పారు. తండ్రి మరణాన్ని అడ్డం పెట్టుకుని, తల్లి, చెల్లి సానుభూతితో అధికారంలోకి వచ్చి తల్లి, చెల్లికి వెన్నుపోటు పొడిచింది మీరు కాదా, గొడ్డలితో బాబాయిని చంపించి బాబాయికి వెన్నుపోటు పొడిచింది ఎవరని వైకాపా నాయకులకు చురకలు అంటించారు. ఎవరో రిజిస్ట్రేషన్ చేసిన పార్టీతో రాజకీయాలు చేస్తున్న దుస్థితి మీదని, ఫ్యాన్ గుర్తు కాకుండా గొడ్డలి గుర్తుతో ఎన్నికలకు వెళ్తే బాగుంటుందంటూ ఎద్దేవాచేశారు. చంద్రబాబు 15 సంవత్సరాలు సీఎంగా ఉండటానికి కాపులు పల్లకీలు మోస్తారా అంటూ ఓ నాయకుడు కులం పేరుతో ప్రజల్లో చిచ్చుపెట్టేలా వ్యవహరించటం సరైందికాదని హితవుపలికారు. 11 సీట్లకు 40 శాతం ఓటింగ్ అని జబ్బలు చరుచుకుంటున్నారని, ఇదేరకంగా వ్యవహరిస్తే ఒక్క శాతానికి పడిపోతారని, పులివెందులలో కూడా జగన్ మోహన్ రెడ్డి ఓడిపోయే పరిస్థితి తెచ్చుకోవద్దని హితవుపలికారు. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తరువాత అత్యంత చరిష్మా కలిగిన నాయకుడు ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ అని ప్రశంసించారు. ఆయన ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా నియోజకవర్గాన్ని తీర్చిదిద్దటమే లక్ష్యంగా, ప్రజా సమస్యల పరిష్కారమే ద్యేయంగా ముందుకెళ్తున్నారని కొనియాడారు. నవాబ్ పాలెం నుంచి అప్పారావు పేట వరకు రూ 2.10 కోట్లు, వెంకట్రావు పాలెం నుంచి రూ 14 కోట్లు, వీరంపాలెం, త్యాజంపూడి కనెక్టవిటీ బ్రిడ్జికి రూ 9 కోట్లు, ఎన్ ఆర్ జి ఎస్ పథకం కింద రూ 11 కోట్లతో గ్రామాల్లోని అంతర్గత రహదారులను, రామన్నగూడెం, ఇటుకుల గుంట బీటీ రహదారులను నిర్మించారని తెలిపారు. తాగునీటికి ప్రజలు ఎటువంటి ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశ్యంతో జగన్నాథపురం, పడాల, కొండ్రుప్రోలు గ్రామాల్లో రూ 12 కోట్లతో ఓవర్ హెడ్ ట్యాంకులతోపాటు ప్రత్తిపాడు వై జుంక్షన్ నుంచి బాదంపూడి వరకు రహదారిని తీర్చిదిద్ధిన ఘనుడు ఎమ్మెల్యే అని కితాబిచ్చారు. సేవే పరమావిదిగా, ఆపద్భాంధవుడిగా ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ కోట్లాది రూపాయలు తన సొంత సొమ్ములు వెచ్చిస్తూ ముందుకెళ్తున్నారని చెప్పారు. జనసేన కార్యకర్త ఎవరైనా చనిపోతే రూ 5 లక్షలు, 45 మంది వికలాంగులకు ఒక్కకరికి రూ 3 వేలు చొప్పున పింఛన్, పోలీసులకు రూ 9 లక్షలతో బొలెరో వాహనం, ఏరియా ఆసుపత్రికి లాప్రోస్కోప్, రహదారి లేక ఇబ్బందులు పడుతున్న మారంపల్లి గ్రామస్తులకు నూతన రహదారికి భూమి కొనుగోలు నిమిత్తం రూ 10 లక్షలు సొంత సొమ్ములిచ్చారని చెప్పారు. ఇవ్వటమే తప్పా ఆశించే మనస్తత్వం లేని బొలిశెట్టి శ్రీనివాస్ తాడేపల్లిగూడెం ఎమ్మెల్యేగా సేవలందిస్తుండటం తమ అదృష్టంగా ప్రజలు భావిస్తున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో సిద్ధ వీర్రాజు, గూడవల్లి నాగేశ్వరరావు, బాలం కృష్ణ, గడ్డం శామ్యూల్, అరికెల వెంకటకృష్ణ, పుల్లా అన్నవరం, కోపల్లె జయరాజు తదితరులు పాల్గొన్నారు.




# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## జిల్లా ఉపవైద్యాధికారి డాక్టర్ ముస్కు జైపాల్ రెడ్డి

**(ప్రజా వీక్షణం) జగిత్యాల న్యూస్ (జూన్ 7):**

సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఉపవైద్యాధికారి డాక్టర్ ముస్కు జైపాల్ రెడ్డి సూచించారు. తేజ హాస్పిటల్ ఆధ్వర్యంలో జగిత్యాల రూరల్ మండలం కల్లెడ గ్రామంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.వర్షాకాలంలో డెంగ్యూ, మలేరియా, వైరల్ జ్వరాలు, అతిసారం వంటి సీజనల్ వ్యాధులు వ్యాపించే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం, నిల్వ నీరు లేకుండా జాగ్రత్తలు తీసుకోవడం, శుభ్రమైన నీటిని మాత్రమే తాగడం ద్వారా వ్యాధులను అరికట్టవచ్చు అని అన్నారు. వ్యాధుల బారిన పడినప్పుడు తేలికపాటి, పోషకాహారం తీసుకోవడంతో పాటు ఎక్కువగా ద్రవ పదార్థాలు, కొబ్బరి నీరు, పండ్ల రసాలు తీసుకోవాలని సూచించారు. జ్వరం లేదా ఇతర ఆరోగ్య సమస్యలు కనిపించిన వెంటనే వైద్యులను సంప్రదించి సరైన చికిత్స పొందాలని పేర్కొన్నారు.ఈ వైద్య శిబిరంలో తేజ హాస్పిటల్‌కు చెందిన డాక్టర్ వేణు ప్రజలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి వైద్య సలహాలు అందించారు. గ్రామ సర్పంచ్ పరశురాం మాట్లాడుతూ గ్రామ ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, గ్రామ ప్రజలు



# ఆర్థిక సహాయమే కాదు...ఆపన్న హస్తం కూడా

# - మునిలత కుటుంబానికి అండగా మంత్రి అడ్లూరి

## - కుటుంబానికి అన్ని విధాలుగా తోడుంటాం... తక్షణ సాయంగా రూ. 10 వేల అందజేత

**వెల్గటూర్ జూన్7 (ప్రజా వీక్షణం)**

కష్టాల్లో ఉన్న కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించడమే కాకుండా, వారికి అన్ని విధాలా ఆపన్న హస్తం అందించి అండగా నిలబడతామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ భరోసా ఇచ్చి మరోసారి నిరూపించారు.ఇటీవల ఎండపల్లి మండలం రాజారాంపల్లి గ్రామం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో చర్లపల్లికి చెందిన మునిలత అనే మహిళ మృతి చెందిన విషయం విదితమే.ఈ విషయం తెలుసుకున్న మంత్రి లక్ష్మణ్ కుమార్ ఆదివారం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారిని ఓదార్చారు.మునిలత అకాల మరణంతో శోకసంద్రంలో ఉన్న కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పిన మంత్రి, తక్షణ సహాయం కింద రూ. 10,000 ఆర్థిక సాయాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బాధిత కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలుగా తోడుంటుందని హామీ ఇచ్చారు కుటుంబంలో ఒకరికి దివ్యాంగుల శాఖలో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగంతో పాటు, భవిష్యత్తులో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని, అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తామని లక్ష్మణ్ కుమార్ స్పష్టం చేశారు.ఆపదలో ఉన్న కుటుంబానికి మంత్రి తక్షణమే స్పందించి ఉద్యోగ, గృహ వసతి కల్పిస్తామని హామీ ఇవ్వడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.అంతకుముందు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఎండపల్లి మాజీ సింగిల్ విండో చైర్మన్ మద్దుల గోపాల్ రెడ్డి, వెల్గటూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాటిపర్తి శైలేందర్ రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించి,ఆర్థిక సాయం అందించి ధైర్యాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గెల్లు చంద్రశేఖర్ యాదవ్, గ్రామ సర్పంచ్ మొగిలి ఉప సర్పంచ్




తిరుపతి,వెల్గటూర్ మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు మెరుగు నరేష్ గౌడ్, చర్లపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు, గ్రామ వార్డు మెంబర్లు , కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జీలకుంటకు జాతీయ స్థాయిలో కీర్తి తెచ్చిన ఫోటోగ్రాఫర్ ఇరుకుల్ల వీరేశం

## - రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేతుల మీదుగా పురస్కార స్వీకారం

**సుల్తానాబాద్ జూన్-07 (ప్రజా వీక్షణం)**

ఓదెల మండలం జిలకుంట గ్రామానికి చెందిన ప్రముఖ ఫోటోగ్రాఫర్ ఇరుకుల్ల వీరేశం మరోసారి జాతీయస్థాయిలో తన ప్రతిభను చాటుకొని ప్రతిష్టాత్మక అవార్డును అందుకున్నారు.హైదరాబాద్ మాదాపూర్‌లోని చిత్రమయి స్టేట్ ఆర్ట్ గ్యాలరీలో నిర్వహించిన ఆల్ ఇండియా ఆర్ట్ కాంపిటిషన్ అండ్ ఎగ్జిబిషన్ రెండు వేల ఇరవై ఆరు లో ఆయన తీసిన ఛాయాచిత్రం తృతీయ బహుమతిని సాధించింది. ఈ సందర్భంగా ఇరవై వేల రూపాయల నగదు బహుమతితో పాటు ప్రశంసాపత్రాన్ని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు చేతుల మీదుగా స్వీకరించారు. దేశవ్యాప్తంగా కళాకారులు పంపించిన ఎనిమిది వందల ఇరవై కళాఖండాల్లో జ్యూరీ సభ్యులు ఎంపిక చేసిన రెండు వందల యాభై ఉత్తమ కళాఖండాలు ప్రదర్శనకు ఎంపిక కాగా, వాటిలో వీరేశం రూపొందించిన ఛాయాచిత్రం ప్రత్యేక గుర్తింపు పొందింది. ఒడిశాలో గిరిజనుల జీవన విధానాన్ని ప్రతిబింబించేలా రూపొందించిన ఛాయాచిత్రానికి ఈ పురస్కారం దక్కింది. ఫోటోగ్రఫీ రంగంలో ఇప్పటికే అంతర్జాతీయ, జాతీయ స్థాయిల్లో అనేక పురస్కారాలు అందుకున్న వీరేశం, తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన ఐదవ ఎడిషన్ పోటీల్లో కూడా తృతీయ బహుమతి సాధించడం విశేషం ఈ సందర్భంగా వీరేశం మాట్లాడుతూ, సాధారణ నిరుపేద కుటుంబం నుంచి వచ్చిన తనకు దేశంలోని ప్రముఖ కళాకారులతో పోటీపడి బహుమతి అందుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఫోటోగ్రఫీ తనకు ప్రాణమని, దేశంలోని వివిధ ప్రాంతాల్లో పర్యటిస్తూ ప్రకృతి అందాలు, పండుగలు, గిరిజనుల జీవన విధానాన్ని చిత్రీకరిస్తున్నానని తెలిపారు. ఒక ఫోటో వెయ్యి భావాలను పలికిస్తుందని పేర్కొంటూ, ఫోటోగ్రాఫర్లకు ప్రభుత్వం మరింత ప్రోత్సాహం అందించాలని కోరారు. అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుతో పాటు యువజన అభివృద్ధి, పర్యాటక, సాంస్కృతిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వాణి ప్రసాద్, జేఎన్ఎఫ్ఏయూ ఫైన్ ఆర్ట్స్ కళాశాల ప్రొఫెసర్ ఆనంద్ గడప, చిత్రమయి ఆర్ట్ గ్యాలరీ డైరెక్టర్ డాక్టర్ కె. లక్ష్మి తదితరులు పాల్గొన్నారు..





# ప్రజల సమస్యల పై ప్రతి ఆదివారం ప్రజాయాత్ర

## - సమస్యల పరిష్కారమే ఎజెండా : మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి

**(ప్రజా వీక్షణం) మేడిపల్లి జూన్ 7**

మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పీర్జాదిగూడ డివిజన్ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను క్షేత్రస్థాయిలో.తెలుసుకునేందుకు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రజా పర్యటన నిర్వహించారు. మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని పీర్జాదిగూడ ఓల్డ్ విల్లేజ్ గుట్ట, డబుల్ బెడ్రూమ్ సముదాయం ప్రాంతాల్లో ఇంటింటికీ వెళ్లి ప్రజలతో మాట్లాడారు.ఈ సందర్భంగా కాలనీవాసులు తీవ్ర తాగునీటి సమస్యను నాయకుల దృష్టికి తీసుకువచ్చారు. వారానికి ఒకటి లేదా రెండు సార్లు మాత్రమే నీరు వస్తోందని, వచ్చినా తక్కువ ఒత్తిడితో సరఫరా కావడంతో అవసరాలకు సరిపోవడం లేదని మహిళలు వాపోయారు. చాలామంది తాగునీటి కోసం ప్రైవేట్ ట్యాంకర్లపై ఆధారపడాల్సి వస్తోందని, దీంతో అదనపు ఆర్థిక భారం పడుతోందని తెలిపారు. అలాగే కొన్ని గల్లిలలో రోడ్డు నిర్మాణం మరియు డ్రైనేజి సమస్యలతో పాటు రోడ్ల మధ్యలో ఉన్న విద్యుత్ స్తంభాల వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, వాటిని వెంటనే తొలగించాలని స్థానికులు కోరారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు బిల్లులు రాక నిలిచిపోయాయని అప్పులు తెచ్చి అద్దె కట్టుకునే పరిస్థితి వచ్చిందని పలువురు తమ గోడును వెళ్లబోసుకున్నారు. ఈ సందర్భంగా మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, గతంలో కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి నల్లా కనెక్షన్లు కల్పించి స్వచ్ఛమైన తాగునీటిని అందించేలా చర్యలు చేపట్టిందని గుర్తు చేశారు. పీర్జాదిగూడ గుట్టపై సుమారు 50 లక్షల లీటర్ల సామర్థ్యంతో భారీ నీటి రిజర్వాయర్‌ను నిర్మించి భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని మౌలిక వసతులు కల్పించినప్పటికీ, ప్రస్తుతం ప్రజలకు సక్రమంగా నీటి సరఫరా అందకపోవడం బాధాకరమని అన్నారు. ఇంతటి మౌలిక సదుపాయాలు ఉన్నప్పటికీ ప్రజలు మంచినీటి కోసం ఇబ్బందులు పడాల్సి రావడం సంబంధిత అధికారుల నిర్లక్ష్యానికి



నిదర్శనమని ఆయన విమర్శించారు. వెంటనే నీటి సరఫరా వ్యవస్థలో ఉన్న లోపాలను గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని, ప్రతి ఇంటికి క్రమం తప్పకుండా స్వచ్ఛమైన తాగునీరు అందేలా అధికారులు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ కొల్తూరి మహేష్ మాట్లాడుతూ, ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకుని వాటి పరిష్కారం కోసం సంబంధిత అధికారులపై ఒత్తిడి తీసుకురావడమే ఈ ప్రజా పర్యటన ముఖ్య ఉద్దేశమని తెలిపారు. తాగునీరు, రోడ్లు, విద్యుత్, డ్రైనేజీ, పారిశుద్ధ్యం వంటి సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి త్వరితగతిన పరిష్కారం అయ్యేలా కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు దొంతిరి హరిశంకర్ రెడ్డి, సీనియర్ నాయకులు లేతాకుల రఘుపతి రెడ్డి, మహిళా అధ్యక్షురాలు నిర్మల, మైనార్టీ అధ్యక్షులు జిలాని పాషా, ఆకుల మధుకర్, శ్యామాల శ్రీనివాస్, శ్రీకాంత్, కౌడే సాయి శరత్, బాలరాజు, కోనేటి వెంకట్, యాసారం శ్రీనివాస్, మునికుంట్ల కిరణ్ గౌడ్, గడీల జగన్ రెడ్డి, పుల్ల శ్రీనివాస్, వెంకట్, వేంకటరమణ తదితరులు కలిసి పాల్గొన్నారు.

# నాణ్యత లేని మల్లన్న స్వామి సమీపంలో హై లెవెల్ వంతెన

(ప్రజా వీక్షణం) జూన్ 07, పినపాక ప్రతినిధి.

అశ్వాపురం మండలం మల్లెల మడుగు గ్రామపంచాయతీ లో ఎన్నో శతాబ్దాలుగా ఉన్నటువంటి శ్రీ మల్లికార్జున స్వామి ఎదురుగా ఉన్నటువంటి హై లెవెల్ బ్రిడ్జి పనుల్లో జాప్యం జరుగుతున్నది, నాణ్యత లేని మెటీరియల్ తో పనులు చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి, సుమారు 25 లక్షల రూపాయలతో నిర్వహిస్తున్నటువంటి బ్రిడ్జికి కనీసం క్వాలిటీ వాడకపోవడం చాలా దురదృష్టకరం 8ఎఎ రాడ్డుతో నిర్మాణం, ఎన్నో ఏళ్లు ఉండవలసిన హై లెవెల్ వంతెనకు ఇలా క్వాలిటీ లేని రాడ్లతో నిర్మిస్తే రేపు ప్రమాదాలు జరిగే అవకాశం కూడా ఉందని పలువురు చర్చించుకుంటున్నారు, ఒక సామాన్యమైన వ్యక్తి ఒక ఇంటిని నిర్మించాలంటే కనీసం 10 ఎంఎం రాడ్లను ఉపయోగిస్తున్నారు అలాంటి 25 లక్షల రూపాయలకు రెండు పేద కుటుంబాలకు కూడా ఇంటిని నిర్మించి ఇవ్వవచ్చు అలాంటప్పుడు బ్రిడ్జి క్వాలిటీ లేని నాణ్యతలేని వస్తువులు వాడడం వల్ల రేపు ప్రమాదాలు జరిగే అవకాశాలు కూడా ఉన్నాయని గ్రామ ప్రజలు చర్చించుకుంటున్నారు. తక్షణమే ఆ వంతెన పై అధికారులు పర్యవేక్షించి నాణ్యమైన మెటీరియల్ వాడే విధంగా తగు చర్యలు






# జిల్లా వాలీబాల్ అసోసియేషన్ మహిళా అధ్యక్షురాలిగా ఎర్రం అనిత నియామకం

సుల్తానాబాద్, జూన్-07 (ప్రజా వీక్షణం)

పెద్దపల్లి జిల్లా వాలీబాల్ అసోసియేషన్ మహిళా విభాగం అధ్యక్షురాలిగా ఎర్రం అనిత ను నియమించినట్లు అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు. పెద్దపల్లి జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు జూపల్లి తిరుమల రావు,జాతీయ వాలీబాల్ క్రీడాకారుడు కన్న రమేష్, ఉమ్మడి జిల్లా వాలీబాల్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు ఆసంపల్లి శ్రీనివాస్, ఆదేశాల మేరకు ఈ నియామకం జరిగినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా ఎర్రం అనిత మాట్లాడుతూ మహిళా వాలీబాల్ క్రీడాభివృద్ధికి, యువ క్రీడాకారిణులను ప్రోత్సహించేందుకు కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ఎర్రం అనిత కు క్రీడా సంఘాల ప్రతినిధులు, క్రీడాకారులు శుభాకాంక్షలు తెలిపారు..



# తడిసిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

## రైతులకు అండగా బీఆర్ఎస్ ఉంటుందని ఎర్రబెల్లి హామీ

జనగామ, జూన్ 7 (ప్రజా వీక్షణం)

ధాన్యం కొనుగోళ్లలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించి, తడిసిన ప్రతి గింజను సైతం కొనుగోలు చేయాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు డిమాండ్ చేశారు. జనగామ జిల్లా పాలకుర్తి మండలంలోని ఈరవెన్ను గ్రామ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆదివారం ఆయన సందర్శించి రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా రైతులు తమ గోడును ఎర్రబెల్లి దృష్టికి తీసుకెళ్లారు. పండించిన ధాన్యాన్ని విక్రయించేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, నెలల తరబడి ఎండలో ఎదురుచూడాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రాల్లో బస్తాల కొరత తీవ్రంగా ఉందని, లారీలు అందుబాటులో లేకపోవడంతో ట్రాక్టర్ల ద్వారా ధాన్యం తరలించేందుకు బస్తాకు రూ.5 చొప్పున అదనపు భారం మోస్తున్నామని తెలిపారు. రైతుల సమస్యలను విన్న ఎర్రబెల్లి దయాకర్ రావు అధికారులతో మాట్లాడి తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని భరోసా ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులను ఎన్నడూ లేనివిధంగా ఇబ్బందులకు గురిచేయడం కాంగ్రెస్ ప్రభుత్వానికి తగదన్నారు. రైతులు రెండు నెలలుగా ధాన్యం అమ్మకానికి పడిగాపులు కాస్తూ కన్నీరు పెట్టుకుంటున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం సకాలంలో రైతుబంధు అందించడంలో విఫలమైందని, కనీసం పండించిన పంటను మద్దతు ధరకు కొనుగోలు చేసే పరిస్థితి కూడా లేదని విమర్శించారు.



# PMJ జువెలరీ షాప్ దోపిడీ కేసు ముగ్గురు నిందితుల పోలీస్ కస్టడీ ముగింపు, ఆయుధాలు-మొబైల్ రికవరీ

- బీహార్‌లో మరో కీలక నిందితుడు (ఏూ-10) అరెస్ట్.
- వివరాలు వెల్లడించిన కరీంనగర్ పోలీసు కమీషనర్ గౌష్ ఆలం.

కరీంనగర్ (ప్రజా వీక్షణం)

న్యాయస్థానం ఆదేశాల మేరకు ూవీజీ జువెలరీ షాప్ దారిదోపిడీ (ఋఎశీఓఎ) కేసు దర్యాప్తులో భాగంగా ముగ్గురు ప్రధాన నిందితులను పోలీసులు నాలుగు రోజుల పాటు కస్టడీలోకి తీసుకుని విచారించారు. 03-06-2026 ఉదయం 11:00 గంటల నుండి 07-06-2026 ఉదయం 10:30 గంటల వరకు ఈ పోలీస్ కస్టడీ కొనసాగింది. పోలీస్ కస్టడీలో విచారించిన నిందితుల వివరాలు:ఏూ-1: సుబోధ్ సింగ్ (తండ్రి: ఈశ్వరి ప్రసాద్ సింగ్, నివాసం: చిష్టిపూర్ గ్రామం, చాందీ ూూ, నలందా జిల్లా, బీహార్) ఏూ-2: రఘునాథ్ కర్మాకర్ అలియాస్ జగీరా సింగ్ (వయస్సు: 41 సం॥, నివాసం: ఆసన్సోల్ సౌత్ ూూ, పశ్చిమ బర్ధమాన్ జిల్లా, పశ్చిమ బెంగాల్) ఏూ-3: రవీష్ కుమార్ అలియాస్ ప్రద్యుమన్ (వయస్సు: 23 సం॥, నివాసం: హిల్సా మండల్, నలందా జిల్లా, బీహార్) విచారణ విశేషాలు & రికవరీ: పోలీస్ కస్టడీ సమయంలో పంచుల (సాక్షుల) సమక్షంలో నిందితులను సుదీర్ఘంగా విచారించగా, కీలకమైన ఆయుధాలు మరియు మొబైల్ ఫోన్ రికవరీ అయ్యాయి. ఆయుధాల స్వాధీనం: నిందితులు ఏూ-2 మరియు ఏూ-3లు ఇచ్చిన సమాచారం మేరకు, వారిని వెంటబెట్టుకుని వెళ్ళగా... వెలిచాల బైపాస్ రోడ్ వద్ద గల చెట్ల పొదలలో దాచి ఉంచిన, నేరానికి ఉపయోగించిన రెండు (02) పిస్టల్స్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మొబైల్ ఫోన్ స్వాధీనం: నిందితులు తప్పించుకుపోయిన మార్గమైన ధర్మపురి వైపు విచారణ జరపగా, మద్దునూరు గ్రామ పరిధిలోని బగ్గారం మండల అటవీ ప్రాంతం సమీపంలో నేరానికి సంబంధించిన ఒక ఎఅజశీ కంపెనీ (వెండి గులాబీ రంగు) మొబైల్ ఫోన్‌ను గుర్తించి, పంచుల సమక్షంలో స్వాధీనం చేసుకోవడం జరిగింది. నిందితుల అసహకారం తప్పుదారి పట్టించే యత్నం: విచారణలో కొంత సమాచారం సేకరించినప్పటికీ, నిందితులు పూర్తిస్థాయిలో పోలీసులకు సహకరించలేదు. దొంగిలించిన సొత్తు (బంగారు,వజ్రాల ఆభరణాలు) ఎక్కడ దాచారు? ఎవరికి విక్రయించారు? ఎవరెవరికి ఆర్థిక లావాదేవీలు జరిగాయి? అనే కీలక సమాచారాన్ని నిందితులు ఉద్దేశపూర్వకంగా దాచిపెడుతున్నారు. ఆభరణాల దాచివేత, రవాణా విషయాలపై నిందితులు పరస్పర విరుద్ధమైన, తప్పుదారి పట్టించే వాంగ్మూలాలు ఇచ్చారు. ముఖ్యంగా, గతంలో గుండాల అటవీ ప్రాంతంలో సొత్తు దాచినట్లు చెప్పిన ఏూ-2 (రఘునాథ్ కర్మాకర్), ఇప్పుడు ఆ సమాచారం నుండి వెనక్కి తగ్గాడు. కేసును ఉద్దేశపూర్వకంగా తప్పుదారి పట్టించడానికే నిందితులు ఇలా చేస్తున్నట్లు దర్యాప్తులో తేలింది. ఈ నేపథ్యంలో, నిందితులను మరికొన్ని రోజులు పోలీస్ కస్టడీకి ఇవ్వాలని కోరుతూ గౌరవ న్యాయస్థానంలో ప్రత్యేకంగా రిక్విజిషన్ (=వనబఱంఔఱశీఅ) దాఖలు చేయనున్నారు. లిపరారీలో ఉన్న మరో కీలక నిందితుడి (ఏూ-10) అరెస్ట్:ఈ కేసులో పరారీలో ఉన్న మిగతా నిందితులను పట్టుకోవడానికి పోలీసులు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. ఇందులో భాగంగా పోలీస్ బృందం ఒక భారీ






విజయాన్ని సాధించింది. అరెస్ట్ వివరాలు: తేది: 04-06-2026 న బీహార్ రాష్ట్రం, పాట్నా జిల్లాలోని సలింపూర్‌లో ఏూ-10 నిందితుడైన అమర్‌సింగ్ అలియాస్ పహిల్వాన్ అలియాస్ అమరేంద్ర కుమార్ సింగ్ (తండ్రి: దివంగత రమేశ్వర్ సింగ్, వయస్సు: 43 సం., నివాసం: రూపాస్ మహాజీ, సలింపూర్ ూూ) ను పోలీసులు విజయవంతంగా అరెస్ట్ చేశారు. నిందితుడిని అక్కడ స్థానిక న్యాయస్థానం ముందు హాజరుపరిచి, కరీంనగర్‌కు తీసుకువచ్చి ఇక్కడి న్యాయస్థానంలో ప్రవేశపెట్టడానికి పోలీసులు ట్రాన్సిట్ వారెంట్ (ుఆఋఅంఔ ఝుతీతీఋత్) పొందారు. ప్రస్తుతం ప్రత్యేక పోలీస్ బృందం నిందితునితో కలిసి కరీంనగర్‌కు ప్రయాణంలో ఉన్నది. ఈ కేసులోని మిగిలిన పరారీ నిందితుల కోసం గాలింపు చర్యలు వేగవంతంగా కొనసాగుతున్నాయని సీపీ గౌష్ ఆలం తెలిపారు.

# నగర ఆర్థిక వ్యవస్థ మరింత బలోపేతం అవుతుంది - తిలక్

## మేధన్స్ ఫుడ్ జోన్ ను టాంగో రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాస్ రావు తో కలిసి ప్రారంభించిన ఎర్రం బాలగంగాధర్ తిలక్

ఖమ్మం బ్యూరో (ప్రజా వీక్షణం) జూన్ 7

ఖమ్మం నగర ప్రజలకు సరికొత్త రుచులను, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించడానికి 'మేధన్స్ ఫుడ్ జోన్' సిద్ధమైంది. ఖమ్మం నగరం గుట్టల బజార్, కిన్నెరసాని థియేటర్ పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన ఈ హోటల్‌ను ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ ఏ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, త్రీ టౌన్ ఏరియా కో-ఆర్డినేటర్ యర్రం బాలగంగాధర్ తిలక్ మరియు టాంగో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు ప్రారంభించారు. హోటల్ నిర్వాహకులకు వారు శుభాకాంక్షలు తెలిపారు. హోటల్‌ను ప్రారంభించిన అనంతరం యర్రం బాలగంగాధర్ తిలక్ మాట్లాడుతూ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు చొరవతో ఖమ్మం నగరం రోజురోజుకూ శరవేగంగా అభివృద్ధి చెందుతోందని అన్నారు. పెరుగుతున్న జనాభా, నగర విస్తరణకు అనుగుణంగా ఇలాంటి ఆధునిక వసతులతో కూడిన హోటళ్లు రావడం. శుభపరిణామన్నారు. వ్యాపార రంగాలు విస్తరించడం వల్ల స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని, నగర ఆర్థిక వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. "ప్రజలకు కేవలం ఆహారాన్ని రుచిగా అందించడమే కాకుండా.. నాణ్యత, శుభ్రత పాటించినప్పుడే వ్యాపారం దీర్ఘకాలం విజయవంతంగా కొనసాగుతుందన్నారు. మేదాన్స్ ఫుడ్ జోన్ నిర్వాహకులు కూడా అదే బాటలో పయనించి కస్టమర్ల మనసులు గెలవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏలూరు శ్రీనివాసరావు. బాలగంగాధర్ తిలక్ మేధాన్స్ ఫుడ్ జోన్ యొక్క ప్రోప్రైటర్స్ కూచిపూడి శ్రీనివాసరావు,కూచిపూడి ఉదయ్ కుమార్ ను అభినందించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో టాంగో ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు, టాంగో జిల్లా కార్యదర్శి కొనిదేనా శ్రీనివాస్, టాంగో అసోసియేషన్ అధ్యక్షులు కోమగిరే దుర్గ ప్రసాద్, టాంగో జాయింట్ సెక్రటరీ వల్లూరి శ్రీకాంత్,కూరపాటి రుక్మారావు, జిల్లా సెక్రెటరీ కాంగ్రెస్ పార్టీ డి. శంకర్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కూచిపూడి ముద్దు కృష్ణ, మెట్టు సల్మాన్, కూచిపూడి ప్రవీణ్ కుమార్, కూచిపూడి ఉపేందర్, దేవరకొండ ఫని, సురవెల్లి శ్రీనివాస్, కలకోట వెంకన్న, వెంపటి సాయి తదితరులు పాల్గొన్నారు.





# ప్రతి ఒక్కరూ ధైర్యంగా వెళ్లి కంటి ఆపరేషన్లు చేయించుకోండి

## 14వ విడత ఉచిత కంటి వైద్య శిబిర ప్రారంభోత్సవంలో కోమటిరెడ్డి లక్ష్మి రాజ్ గోపాల్ రెడ్డి

(ప్రజా వీక్షణం) చండూరు/ మర్రిగూడం మండలం జూన్ 7



నల్గొండ జిల్లా మర్రిగూడం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మర్రిగూడ మండల ప్రజలకు కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రెండవసారి ఏర్పాటుచేసిన 14వ విడత ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సుశీలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి,జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ చైర్ పర్సన్ కోమటిరెడ్డి లక్ష్మి రాజ్ గోపాల్ రెడ్డి.వైద్య శిబిరానికి కంటి పరీక్షలు చేయించుకోవడానికి వచ్చిన ప్రతి ఒక్క మహిళలను వృద్ధులను ఆత్మీయంగా పలకరించి వ్యక్తిగత బాగోగులు కుటుంబ బాగోగులు అడిగి తెలుసుకున్నారు.కంటి చికిత్సకు ఎంపికైన వారికి భయపడకుండా చికిత్స చేయించుకొండని ధైర్యం చెప్పారు. కంటి ఆపరేషన్ చేయించుకుంటే ప్రతి ఒక్కరికి చూపు బాగా కనిపిస్తుందని, ఆపరేషన్ అవసరం లేని వారికి పరీక్షలు చేసి కళ్ళజోళ్ళు కూడా ఇస్తామన్నారు.ఆపరేషన్లకు వెళ్లేవారు టెన్షన్ పడకుండా, భయపడకుండా ఉంటేనే ఆపరేషన్ సక్సెస్ అవుతుందని,సుశీలమ్మ ఫౌండేషన్ ద్వారా ఇప్పటికే 9766 మందికి కంటి పరీక్షలు చేయించి, 2198 మందికి ఆపరేషన్లు పూర్తి చేయించామని, 4227 మందికి కళ్ళజోళ్ళు పంపిణీ చేశామని గుర్తు చేశారు.వేలమందికి ఆపరేషన్ చేయించామని ముందు ముందు ఇంకా చేయిస్తామని, ఆపరేషన్లకు ఎంపికైన వారు భయపడాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు.

ప్రజావీక్షణం
దినపత్రిక

# ఈనెల 14న ఎంఐఎం పార్టీ ఆధ్వర్యంలో ఎస్ఐఆర్ ప్రక్రియపై బిఎల్ఎ-2లకు ట్రైనింగ్ వర్క్ షాప్ సక్సెస్ చేయాలి

### ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్

### 37, 32, 33, 34, 5వ డివిజన్లలో ఎస్ఐఆర్ పై ఎంఐఎం పార్టీ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ

**కరీంనగర్ (ప్రజా వీక్షణం)**

ఈనెల జూన్ 14ఆదివారం రోజున సాయంత్రం 6గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు నగరంలోని గోదాంగడ్డ ఎస్.బి.ఎస్ ఫంక్షన్ హాల్ లో ఎంఐఎం పార్టీ అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న, ట్రైనింగ్ వర్క్ షాప్ ను విజయవంతం చేయాలని, ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ పిలుపునిచ్చారు. ఎంఐఎం పార్టీ అధినేత, హైదరాబాద్ ఎంపీ బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు ఆదివారం నగరంలోని 37, 32, 33, 34, 05వ డివిజన్ల పరిధిలో శాసాహేబ్ మొహాల్ల, రజ్విచమన్ సిటిజన్ కాలనీ, సలఫీ నగర్, హుస్సేనీపుర, అల్ మంజూర్ ఫంక్షన్ హాల్ రోడ్ ప్రాంతంలో ఎస్ఐఆర్ ప్రక్రియపై ఓటర్ మ్యాపింగ్ చేయించుకోవాల్సిన ఆవశ్యకతపై, ర్యాలీ ద్వారా డోర్ టు డోర్ ప్రచారం నిర్వహించారు. సూర్యుడు భగ, భగ నిప్పులు కురిపించే విధంగా, ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నప్పటికీ కూడా దాన్ని లెక్కచేయకుండా ఎస్ఐఆర్ ప్రక్రియపై ఓటర్ మ్యాపింగ్ పై ప్రజలకు అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గులాం అహ్మద్ హుస్సేన్ మాట్లాడుతూ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో సుమారు 1500మంది ప్రతినిధులతో, 390మంది బూత్ లెవల్ ఏజెంట్లతో భారీ స్థాయిలో సుశిక్షితులైన మాస్టర్ ట్రైనర్లతో, ట్రైనింగ్ వర్క్ షాప్ ను బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సుమారు నేటి నుండి రాబోయే జూన్ 24వరకు ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియపై ఎస్ఐఆర్ ఆవశ్యకతపై నగరంలోని దాదాపు అన్ని డివిజన్లలో డోర్ టు డోర్ అవగాహన కార్యక్రమాలను, ర్యాలీ ద్వారా, పాదయాత్రల ద్వారా నిర్వహిస్తామని వెల్లడించారు. దీంతోపాటు కరీంనగర్ దారుస్సలామ్ లో ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియపై ఉదయం 10గంటల నుండి రాత్రి 9గంటల వరకు హెల్ప్ డెస్క్ ను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. కుల, మతాలకతీతంగా ప్రజలందరూ ఎస్ఐఆర్ ఓటర్ మ్యాపింగ్ ను చేయించుకోవాలని కోరారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే కరీంనగర్ ఎంఐఎం కార్యాలయం దారుస్సలాంలో సలహాలు, సూచనలు, సహాయాన్ని అందించడానికి ఎంఐఎం పార్టీ వాలంటీర్లు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. నగరంలో పూర్తిస్థాయిలో ప్రతి ఒక్క పౌరుడిని ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియలో పాల్గొనే విధంగా విస్తృతంగా ఎంఐఎం పార్టీ ద్వారా తమ అధినేత అసదుద్దీన్ ఒవైసీ ఆదేశాల మేరకు ప్రచారం నిర్వహించి తీరుతామన్నారు. ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియలో పాల్గొని ఓటు మ్యాపింగ్ చేయించుకోకుంటే ఓటు హక్కు కోల్పోయే ప్రమాదం ఉందని, ఒకవేళ ఓటు హక్కు కోల్పోతే భారత పౌరసత్వం రద్దుఅవ్వడంతో పాటు, బ్యాంకు ఖాతాలు ఫ్రీజ్ అవుతాయని, తమ తమ పేర్లపై ఉన్న ఆస్తులకు సంబంధించిన







రిజిస్ట్రేషన్లు రద్దు అవుతాయని, ప్రభుత్వం వాటిని స్వాధీనం చేసుకునే అవకాశం ఉందన్నారు. ఈకార్యక్రమంలో ఎంఐఎం జాయింట్ సెక్రటరీ సయ్యద్ మొయిజుద్దీన్ ఖాద్రీ యూసుఫ్, కోకార్పొరేటర్ సయ్యద్ ఇబ్రహీం బియబాని, మాజీ కార్పొరేటర్ అహ్మద్ మొహియుద్దీన్ బాబుజానీ, అరిఫ్ అహ్మద్, వాజిద్ అలీఖాన్, ఖాజా మజారోద్దీన్, అన్నేమల్ల సురేష్, గాలి రాజు, తాజుద్దీన్, సాజిద్, వసీం, ఇంతియాజ్ మిర్జా, మేరాజ్, షబ్బీర్, మిర్జా పాషా, షాకిర్ నహ్దా, సాలాం చావుష్ ఆయా డివిజన్ల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# తేనీటి విందుకు హాజరైన భట్టి

**ఖమ్మం బ్యూరో (ప్రజా వీక్షణం) జూన్ 7**

టీపీ సీసీ సభ్యులు, కొణిజర్ల మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు వడ్డే నారాయణ రావు నివాసంలో ఏర్పాటు చేసిన తేనీటి విందుకు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క హాజరయ్యారు. ఈ సందర్భంగా వడ్డే నారాయణ రావు పెద్ద గోపతి మరియు చిన్న గోపతి గ్రామ పంచాయతీల అభివృద్ధి దృష్ట్యా సోలార్ పవర్ విద్యుత్ సౌకర్యాన్ని మంజూరు చేయాలని ఉప ముఖ్యమంత్రి ని కోరారు వెంటనే ఆమోదించారు వారికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని గ్రామాల అభివృద్ధికి అవసరమైన సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు ఖమ్మం సుడా చైర్మన్ పువ్వాళ దుర్గాప్రసాద్ కొణిజర్ల మండలానికి చెందిన సర్పంచ్‌లు, మాజీ సర్పంచ్‌లు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు



# విజయవంతమైన ఉచిత మెగా క్యాన్సర్ క్యాంప్

## పొగాకుకు దూరంగా ఉండండి

## - డాక్టర్ చిలుకూరి రామకృష్ణ ప్రసాద్

**(ప్రజా వీక్షణం) చండూరు మండలం జూన్ 7**

స్టార్ హాస్పిటల్స్ హైదరాబాద్ సౌజన్యంతో ఆదివారం నల్గొండ జిల్లా చండూరు మున్సిపాలిటీలో మున్సిపల్ చైర్మన్ డా. కోడి శ్రీనివాసులు సహకారంతో ఉచిత మెగా క్యాన్సర్ క్యాంప్ ను గాంధీజీ విద్యాసంస్థలలో నిర్వహించడం జరిగింది. ఈ క్యాంపు నందు చండూరు వాస్తవ్యులు డాక్టర్ చిలుకూరి రామకృష్ణ ప్రసాద్ (క్యాన్సర్ శస్త్ర చికిత్స నిపుణులు), డాక్టర్ శిరీష (బ్రెస్ట్ సర్జరీ స్పెషలిస్ట్) సుమారు 150 మందికి పరీక్షలు నిర్వహించారు. ఈ క్యాంప్‌ను ఉద్దేశించి డాక్టర్ చిలుకూరి రామకృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ పొగాకు క్యాన్సర్‌కు కారకమని, పొగాకు వల్ల నోటి క్యాన్సర్ వస్తుందని తెలియజేయడం జరిగింది. ప్రజలందరూ పొగాకును విడనాడాలని సూచించారు. క్యాన్సర్ ను మొదటి దశలో గుర్తిస్తే భయపడవలసిన అవసరం లేదని, చికిత్స ద్వారా నయం చేయవచ్చునని అన్నారు. ఈ క్యాంపులో మహిళలు ఎక్కువ పాల్గొన్నారని, వీళ్ళందరికీ టెస్టులు చేశామని మూడు రోజుల్లో ఫలితాలు వచ్చిన తర్వాత ఎంతమంది పేషెంట్లు ఉన్నారో తెలుస్తుందని తెలిపారు. అలాగే ఈ క్యాంప్‌ను ఉద్దేశించి చండూరు మున్సిపల్ చైర్మన్ డా. కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ స్టార్ హాస్పిటల్స్ హైదరాబాద్ వారు ఉచిత మెగా క్యాన్సర్ క్యాంప్‌ను ఏర్పాటు చేసి, ఒక్కొక్కరికి పదివేల రూపాయల పరీక్షలను ఉచితంగా చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఇలాంటి క్యాంపులు నిర్వహించడానికి తమ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని, అదేవిధంగా భవిష్యత్తులో వివిధ రకాల ఉచిత మెగా క్యాంపులను నిర్వహిస్తామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్టార్ హాస్పిటల్స్ మేనేజర్ సుమన్, కోడి గిరిబాబు, కోడి వెంకన్న, మున్సిపల్ వైస్ చైర్మన్ భూతరాజు దశరథ్, కౌన్సిలర్లు బుషిపాక వాసు, కటకం రమేష్, తేలుకుంట్ల రాజకుమారి చంద్రశేఖర్, కొండ్రెడ్డి మధు, సిపిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు రాపోలు ప్రభాకర్, కర్నాటి శీను, చిలుకూరి అశోక్, గజ్జల కృష్ణారెడ్డి, సరికొండ వెంకన్న, నెల్లూరి శ్రీనివాసులు, పున్న సైదులు, పున్న ధర్మేందర్, తదితరులు పాల్గొన్నారు.





# గంట సోమనర్సయ్య మృతి అత్యంత బాధాకరం

### కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

**జనగామ, జూన్ 7 (ప్రజా వీక్షణం)**

పాలకుర్తి మండలంలోని వావిలాల గ్రామానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయులు గంట సోమనర్సయ్య మృతి పట్ల మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. ఆదివారం వావిలాల గ్రామంలోని వారి నివాసానికి వెళ్లిన ఆయన, సోమనర్సయ్య పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎర్రబెల్లి, వారి దుఃఖంలో తాను భాగస్వామినని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గంట సోమనర్సయ్య ఉపాధ్యాయ వృత్తికి అంకితభావంతో సేవలందించిన ఆదర్శ వ్యక్తి అని కొనియాడారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం జీవితాంతం కృషి చేసిన గొప్ప గురువుగా ఆయన సమాజంలో చిరస్థాయిగా గుర్తుండిపోతారని పేర్కొన్నారు. సోమనర్సయ్య మృతి విద్యారంగానికి తీరని లోటని పేర్కొన్న ఎర్రబెల్లి, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ధైర్యంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల, గ్రామస్థాయి సోషల్ మీడియా ప్రతినిధులు, యువజన నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# డబ్బులు తీసుకుని ఇవ్వకుండా తిరుగుతున్న వ్యక్తి ఇంటి ఎదుట బాధితుల ఆందోళన

**బయ్యారం (ప్రజా వీక్షణం) జూన్ 7.**

బయ్యారం మండల కేంద్రంలోని కైరంకొండ గణేష్ 200 మంది గ్రామస్తుల దగ్గర నుండి సుమారు తొమ్మిది కోట్ల రూపాయలు తీసుకొని అ డబ్బులను ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నాడని ఆదివారం గణేష్ ఇంటి ఎదుట బాధిత మహిళలు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపట్టారు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం కూలి నాలి చేసుకుంటూ జీవనం గడుస్తున్న మా నుండి వడ్డీల ఆశ చూపి డబ్బులు తీసుకుని ఇవ్వడం లేదని, మా డబ్బులు తీసుకొని ఇవ్వకుండా కిరాణా వ్యాపారం చేసుకుంటున్నాడని మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు. డబ్బులు అడగబోతే 100 కు ఫోన్ చేసి ఇబ్బంది పెడుతున్నట్లు వారు తెలిపారు. అప్పులు ఇచ్చి మానసికంగా మనోవేదనకు గురై నలుగురు మృత్యువాత పడినట్లు ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మా డబ్బులు మాకు ఇప్పించాలని వేడుకున్నారు.



# బీజేపీ జిల్లా కార్యదర్శిగా ఏనుగు ముత్యం రెడ్డి నియామకం

**(ప్రజా వీక్షణం) జూన్ 7**

నిజామాబాద్ (ఇందూరు) పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అర్వింద్, జగిత్యాల జిల్లా బీజేపీ అధ్యక్షులు యాదగిరి బాబు, జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ బోగ శ్రావణిల ఆదేశాల మేరకు.. భూపతిపూర్ సింగిల్ విండో చైర్మన్ ఏనుగు ముత్యం రెడ్డిని బీజేపీ జిల్లా కార్యదర్శిగా నియమించారు. ఈ మేరకు ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ.. ముత్యం రెడ్డి నాయకత్వంలో జిల్లాలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.



# అల్లీపూర్ శక్తి కేంద్రం అధ్యక్షుడిగా మణికంఠ

**(ప్రజా వీక్షణం) జూన్ 7**

రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పార్టీ ఆదేశాల మేరకు నూతన గ్రామ కమిటీని గ్రామ సీనియర్ నాయకులు ఆధ్వర్యంలో శక్తి కేంద్రం అధ్యక్షుడిగా ఇనుకగుర్తి మణికంఠను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు సందర్భంగా మణికంఠ మాట్లాడుతూ శక్తి కేంద్రం అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడానికి సహకరించిన బాజాపా కుటుంబ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.



ప్రజావీక్షణం దినపత్రిక

GENERAL NEWS


08 సోమవారం, జూన్ 2026

www.prajaveekshanam.in

# ప్రజావాణి కార్యక్రమాన్ని వినియోగించుకోవాలి

## - జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్

**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జూన్ 07 (ప్రజా వీక్షణం న్యూస్)**



ప్రజల సమస్యల పరిష్కార మే లక్ష్యంగా సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా స్థాయి ప్రజావాణి కార్య క్రమంతో పాటు హన్మకొండ పరకాల రెవెన్యూ డివిజన్ కార్యాలయాల్లో డివిజన్ స్థాయి ప్రజావాణి కార్య క్రమాలు నిర్వహించనున్న ట్లు హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా ప్రజలు తమ సమస్య లకు సంబంధించిన వినతి పత్రాలతో ప్రజావాణి కార్యక్రమానికి హాజరు కావాలని కోరారు. ప్రజల నుంచి అందిన దరఖాస్తుల ను సంబంధిత శాఖల అధి కారులతో పరిశీలించి, సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపడతామని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజలు తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకు వచ్చే అవకాశం కలుగు తుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల ని సూచించారు.

# కామవరపుకోట మండల కమిటీ సమావేశం ప్రజా సమస్యలు , ఎన్నికల సన్నద్ధతపై విస్తృత చర్చ

**కామవరపుకోట:జూన్ 7(ప్రజా వీక్షణం)**

ఏలూరు జిల్లా కామవరపుకోట మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు ఎస్.ఆర్.ఆర్. లక్ష్మీ సూర్యనారాయణ రాజు అధ్యక్షతన మండల స్థాయి ప్రతినిధుల సమావేశం అత్యంత కీలకమైన అంశాల మధ్య నిర్వహించబడింది. ఈ సమావేశంలో మండలంలోని పలు ప్రజా సమస్యలతో పాటు, రాబోయే స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ కార్యక్రమంపై విస్తృతంగా చర్చించారు.

ఎన్నికల సన్నద్ధతలో భాగంగా కామవరపుకోట మండల వ్యాప్తంగా ఉన్న 49 పోలింగ్ బూత్‌లకు బి ఎల్ ఏ -2 (బూత్ లెవెల్ ఏజెంట్స్) నియామక ప్రక్రియను వంద శాతం విజయవంతంగా పూర్తి చేసినట్లు ఈ సమావేశంలో ప్రకటించారు. స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ కార్యక్రమాన్ని పకడ్బందీగా ముందుకు తీసుకెళ్లడంపై నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.

మండలంలోని పలు దీర్ఘకాలిక సమస్యలు ఈ సమావేశంలో ప్రధానంగా ప్రస్తావనకు వచ్చాయి.

గుంటుపల్లి గ్రామంలో 'జలజీవన్ మిషన్' పథకం కింద నిర్దేశించిన ఇంటింటికీ కుళాయిల పంపిణీ ప్రక్రియ పూర్తిస్థాయిలో అమలు కాకపోవడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తమైంది.

కామవరపుకోట పట్టణంలో అధ్వాన్నంగా మారిన డ్రైనేజీ వ్యవస్థ, తద్వారా స్థానికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను నాయకులు సభ దృష్టికి తెచ్చారు.





మండలంలో తలెత్తిన ఈ సమస్యలన్నింటినీ క్రోడీకరిస్తూ మండల ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల లక్ష్మీపతి ప్రత్యేక తీర్మానాన్ని రూపొందించారు. ఈ సమస్యల తక్షణ పరిష్కారం కోరుతూ సదరు తీర్మాన పత్రాన్ని సంబంధిత ప్రభుత్వ అధికారులకు అందజేయాలని సమావేశంలో ఏకగ్రీవంగా నిశ్చయించారు.

ఈ విస్తృత స్థాయి సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షురాలు పి.వి. రామలక్ష్మి, చింతలపూడి నియోజకవర్గ బి ఎల్ ఏ -1 కొప్పాక శ్రీనివాసరావు, మండల ఉపాధ్యక్షులు, వివిధ విభాగాల కార్యదర్శులు మరియు బూత్ అధ్యక్షులు, పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# వెల్లటూరులో అక్కిరెడ్డి కుటుంబ సభ్యుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహణ

**చిన్నంబావి మండలం (ప్రజా వీక్షణం)**

వెల్లటూరు గ్రామంలో స్వర్గీయ క్రీ, శే,అక్కిరెడ్డి, క్రీ,శే నరసమ్మ దంపతుల కుటుంబ సభ్యుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం వెల్లటూరు గ్రామంలో ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుంచి కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు పెద్ద సంఖ్యలో హాజరై కుటుంబ బంధాలను మరింత బలోపేతం చేసుకున్నారు. కార్యక్రమం ప్రారంభంలో కుటుంబ పెద్దల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులు తమ పూర్వీకుల సేవలను, కుటుంబ విలువలను స్మరించుకుంటూ భావోద్వేగంగా మాట్లాడారు. తరతరాలుగా కుటుంబ ఐక్యత, పరస్పర సహకారం, ప్రేమాభిమానాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా చిన్నారులు, యువత కోసం సాంస్కృతిక కార్యక్రమాలు, వినోదాత్మక పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కుటుంబ సభ్యులు పరస్పరం పరిచయాలు చేసుకొని పాత జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ ఆనందంగా గడిపారు. కుటుంబ ఐక్యతకు ప్రతీకగా నిర్వహించిన ఈ ఆత్మీయ సమ్మేళనం అందరినీ ఆకట్టుకుంది. కార్యక్రమం అనంతరం సామూహిక భోజనాలతో సభ ముగిసింది. పాల్గొన్న కుటుంబ సభ్యులు ఇలాంటి సమ్మేళనాలను ప్రతి సంవత్సరం నిర్వహించాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో ఆర్. వెంకట్రామ రెడ్డి, ఎ. మాధవ రెడ్డి, డి. విశ్వేశరెడ్డి, కే. శ్రీనివాస్ రెడ్డి, మధు భాస్కర్ రెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, జగ్గారి శ్రీధర్ రెడ్డి, జగ్గారి శ్రీకాంత్ రెడ్డి, జగ్గారి శ్రీనాథ్ రెడ్డి, ఏ. పురంధర్ రెడ్డి, ఏ. శివానంద రెడ్డి, కే. వెంకట కృష్ణారెడ్డి, కే. మహేశ్వర్ రెడ్డి, పి. శేషి రెడ్డి, కే. బాలస్వామి రెడ్డి, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.







# పెనుగొండలో బసవం పట్టిన పారిశుధ్యం

## - రోడ్ల వెంబడి చెత్త కుప్పలకు నిప్పు పెడుతున్న పంచాయితీ సిబ్బంది!

**పెనుగొండ, జూన్ 7: (ప్రజా వీక్షణం)**

ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోనే అతిపెద్ద గ్రామపంచాయతీగా పేరుగాంచిన పెనుగొండ పట్టణంలో పారిశుధ్య నిర్వహణ గాల్లో దీపంగా మారింది. పట్టణంలోని పలు ప్రాంతాల్లో రోడ్ల వెంబడి, ఖాళీ ప్రదేశాల్లో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని సక్రమంగా తొలగించాల్సింది పోయి, పంచాయతీ సిబ్బందే స్వయంగా వాటికి నిప్పు పెడుతుండటం స్థానికంగా తీవ్ర కలకలం రేపుతోంది.

అలాగే సిబ్బంది బాధ్యతారాహిత్యంగా చెత్తకుప్పలను తగలబెడుతుండటంతో ఆయా పరిసర ప్రాంతాలన్నీ దట్టమైన పొగతో కమ్మేస్తున్నాయి. ఫలితంగా స్థానిక ప్రజలు, వ్యాపారులు ఊపిరి పీల్చుకోలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అంతేకాకుండా, ఆ చెత్త కుప్పల్లో ఉన్న పింగాణీ ప్లేట్లు, ప్లాస్టిక్ బాటిళ్లు, ఇతర ప్రమాదకర వ్యర్థాలు వేడికి పేలిపోయి రోడ్డుపై వెళ్లే వాహనదారులపై పడుతున్నాయి. దీంతో ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనని వాహనదారులు ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకుని ప్రయాణించాల్సిన పరిస్థితి ఏర్పడింది. చెత్తను ఊడ్చి దూరంగా పారేయాల్సింది పోయి, రోడ్డు పక్కనే తగలబెట్టడం ఏంటి? ఆ పొగ వల్ల కళ్లు కనపడక, వ్యర్థాలు పేలి ఒంటిపై పడుతుండటంతో టూ-వీలర్లపై వెళ్లాలంటేనే భయమేస్తోంది అని పలువురు ప్రయాణికులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పెద్ద పంచాయతీగా ఉంటూ రోడ్ల పక్కనే ఈ తరహా



చర్యలకు పాల్పడటంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. స్థానిక పంచాయతీ ఉన్నతాధికారులు ఇప్పటికైనా తక్షణమే స్పందించి, రోడ్ల వెంబడి పేరుకుపోయిన చెత్తను పూర్తిస్థాయిలో సురక్షిత ప్రాంతాలకు తరలించేలా చూడాలని కోరుతున్నారు. ఇకపై చెత్త కుప్పలకు నిప్పు పెట్టకుండా సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు, వాహనదారులు బలంగా విజ్ఞప్తి చేస్తున్నారు.


# పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం జరిగేనా..?

## - తహసీల్దార్ కార్యాలయం లో నెలల తరబడి పెండింగ్ లో ఫైళ్లు

## - దరఖాస్తుదారుల ఆందోళన..- కొత్త అధికారులపై ఆశలు

**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జూన్ 07 (ప్రజా వీక్షణం న్యూస్)**

హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల తహసీల్దార్ కార్యాలయంలో వివిధ రకాల దరఖాస్తులు నెలల తరబడి పెండింగ్‌లో ఉండటంపై దరఖాస్తుదారు లు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల స్థానిక తహసీల్దార్‌తో పాటు మండల గిర్దావర్ బదిలీ కావడంతో కొత్త అధికారులు బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో ఇప్పటికే పెండింగ్‌లో ఉన్న దరఖాస్తు ల భవితవ్యంపై ప్రజల్లో సందేహాలు వ్యక్త మవుతున్నాయి. భూమి సంబంధిత వ్యవహారాలు, వారసత్వ నమోదు, పట్టాదారు పాస్‌బుక్ మార్పులు, రెవెన్యూ ధ్రువ పత్రాలు తదితర అంశాలకు సంబంధించిన అనేక దరఖాస్తులు చాలా కాలంగా పరిష్కారం కాకుండా కార్యాలయంలోనే నిలిచి పోయాయని బాధితులు ఆరోపిస్తున్నారు. పలుమార్లు కార్యాలయానికి తిరిగినా సరైన సమాధానం లభించడం లేదని వారు వాపోతున్నారు. కొంతమంది దరఖాస్తుదారులు తమ ఫైళ్ల ఆచూకీ కూడా తెలియడం లేదని, కొన్ని ఫైళ్లు కనిపించ డం లేదని కార్యాలయ సిబ్బంది చెప్పినట్లు పేర్కొంటున్నారు. అన్ని రకాల పత్రాలు సమర్పించి నెలల తరబడి ఎదురు చూస్తున్న తమకు, మళ్లీ కొత్తగా దరఖాస్తులు సిద్ధం చేయాలని సూచిస్తే అదనపు సమయం, ఖర్చు భరించాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొత్తగా బాధ్యత లు స్వీకరించిన అధికారులు పెండింగ్‌లో ఉన్న





దరఖాస్తు లను ప్రత్యేకంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కరిస్తారా లేదా మరింత కాలం ఆలస్యం అవుతుందా అనే అంశం ప్రస్తుతం మండలం లో చర్చనీయాంశంగా మారింది. పెండింగ్‌లో ఉన్న అన్ని దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించి, ఫైళ్లను గుర్తించి అర్హుల సమస్యలను త్వరగా పరిష్కరించాలని బాధితులు కోరుతున్నారు. ఈ సమస్యపై కొత్త అధికారులు ఎలాంటి చర్యలు చేపడతారో వేచి చూడాల్సి ఉంది.

# ప్లాస్టిక్ వినియోగం పూర్తిగా తగ్గించాలి

## - సర్పంచ్ గుగులోత్ ప్రేమలత

**బయ్యారం,(ప్రజా వీక్షణం) జూన్ 7.**



బయ్యారం మండలంలోని నర్సాతండా పంచాయతీలో పర్యావరణ పరిరక్షణపై ఆదివారం సర్పంచ్ గుగులోత్ ప్రేమలత మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణానికి తీవ్రమైన హాని కలగడమే కాకుండా దీని వలన తెలియకుండానే క్యాన్సర్ వంటి ప్రమాదకర వ్యాధులు వచ్చే అవకాశాలు ఉన్నాయని అన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించి, ప్రత్యామ్నాయంగా మోదుగు ఆకులతో తయారు చేసిన ఇస్తార్లను, పేపర్ గ్లాసులు వినియోగించాలని సూచించారు. ఇవి పర్యావరణానికి హానికరం కానివని, ఆరోగ్యపరంగా కూడా మేలు చేస్తాయని తెలిపారు. గ్రామంలో టీ గ్లాసులు, వాటర్ గ్లాసులు, ప్లాస్టిక్ ప్లేట్లు, కవర్లు వంటి ప్లాస్టిక్ వస్తువులను వాడకాన్ని పూర్తిగా నిర్మూలించేందుకు గ్రామస్థులంతా కలిసి కలిసిరావాలన్నారు. గ్రామస్తుల సహకారంతో పంచాయతీని అభివృద్ధి పదంలో తీసుకెళ్తామన్నారు.

# ఏపీలో రేర్ ఎర్త్ హబ్.. రష్యా సంస్థతో మాస్కోలో మంత్రి లోకేష్ కీలక భేటీ

**(ప్రజా వీక్షణం)**




మాస్కోలో రష్యా రేర్ ఎర్త్ సంస్థ 'గిరెడ్‌మెట్'తో మంత్రి నారా లోకేష్ భేటీ ఉత్తరాంధ్రలో రేర్ ఎర్త్ రిఫైనింగ్ హబ్ ఏర్పాటుకు ప్రతిపాదన నెల్లూరులో నియోడైమియం మాగ్నెట్ల తయారీ కేంద్రంపై చర్చలు భారత ఈవీ, పవన విద్యుత్ మార్కెట్లే లక్ష్యంగా ప్రాజెక్టులు మాస్కోలోని అణుశక్తి మ్యూజియాన్ని సందర్శించిన లోకేష్ రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యంతో రష్యాలో పర్యటిస్తున్న ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేష్, మాస్కోలో కీలక సమావేశంలో పాల్గొన్నారు. రష్యాకు చెందిన ప్రముఖ రేర్ ఎర్త్ ఖనిజాల సంస్థ 'గిరెడ్‌మెట్ ఇనిస్టిట్యూట్' ప్రతినిధులతో ఆయన భేటీ అయ్యారు. ఆంధ్రప్రదేశ్‌లో రెండు కీలక ప్రాజెక్టుల ఏర్పాటుకు గల అవకాశాలపై ఈ సమావేశంలో చర్చించారు. ఉత్తరాంధ్రలోని విశాఖపట్నం, శ్రీకాకుళం ప్రాంతాల్లో లభించే భారీ ఖనిజ వనరులను ఉపయోగించుకుని, ఒక డీప్ ప్రాసెసింగ్, రేర్ ఎర్త్ ఎలిమెంట్ (ఆర్ఈఈ) రిఫైనింగ్ హబ్‌ను ఏర్పాటు చేయాలని మంత్రి లోకేష్ ప్రతిపాదించారు. అలాగే, భారతదేశంలో వేగంగా విస్తరిస్తున్న ఎలక్ట్రిక్ వాహనాలు (ఈవీ), పవన విద్యుత్ మార్కెట్ల అవసరాలను తీర్చేందుకు గిరెడ్‌మెట్ సాంకేతికతతో నెల్లూరులో నియోడైమియం మాగ్నెట్ ఉత్పత్తి కేంద్రాన్ని నెలకొల్పేందుకు భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ, "విశాఖపట్నం, శ్రీకాకుళం ప్రాంతాల్లో ఉన్న భారీ ఖనిజ వనరులను ఆధారంగా డీప్ ప్రాసెసింగ్ & రేర్ ఎర్త్ ఎలిమెంట్ (ఆర్ఈఈ) రిఫైనింగ్ హబ్ ఏర్పాటుకు, నెల్లూరులో నియోడైమియం మాగ్నెట్ ఉత్పత్తి కేంద్రం ఏర్పాటుకు భాగస్వామ్యం వహించాలని కోరాను" అని తెలిపారు. మాస్కోలోని అతిపెద్ద అణుశక్తి మ్యూజియాన్ని కూడా లోకేష్ సందర్శించారు. ఈ పర్యటన తనకు ఒక ప్రత్యేక అనుభూతినిచ్చిందని, విజ్ఞానం, చరిత్ర, సాంకేతికతల సమన్వయ వేదికగా ఈ మ్యూజియం నిలుస్తోందని ఆయన పేర్కొన్నారు.

# కూటమి ప్రభుత్వానికి ఏపీజేఏసీ హెచ్చరిక.. డిమాండ్లు నెరవేర్చకపోతే ఉద్యమమే!

- ప్రభుత్వ ఉద్యోగుల డీఏ బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్- మధ్యంతర భృతి, కొత్త పీఆర్సీ అమలుపై
- ఉద్యమ కార్యాచరణ కోసం 13 మంది సభ్యులతో ప్రత్యేక కమిటీ ఏర్పాటు- రేపు ఏపీఎస్ఆర్టీసీ భవిష్యత్తుపై జరగనున్న మరో కీలక సమావేశం



(ప్రజా వీక్షణం)

ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన పెండింగ్ ఆర్థిక సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, లేనిపక్షంలో ఉద్యమ కార్యాచరణకు దిగుతామని ఏపీజేఏసీ అమరావతి ప్రభుత్వాన్ని హెచ్చరించింది. విజయవాడలో ఆదివారం ఏపీ జేఏసీ అమరావతి ఛైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు అధ్యక్షతన రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి 28 జిల్లాల ప్రతినిధులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉద్యోగులకు చెల్లించాల్సిన కరవు భత్యం (డీఏ) బకాయిలను వెంటనే విడుదల చేయాలని, మధ్యంతర భృతి (ఐఆర్) ప్రకటించాలని, కొత్త వేతన సవరణ సంఘం (పీఆర్సీ)ను అమలు చేయాలని నాయకులు ప్రధానంగా డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఈ అంశాలపై త్వరగా స్పందించకపోతే ఉద్యమించడమే ఏకైక మార్గమని స్పష్టం చేశారు. ఈ డిమాండ్ల సాధన కోసం 13 మంది సభ్యులతో ఒక కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కమిటీ సోమవారం (జూన్ 8) నుంచి తన కార్యాచరణను ప్రారంభిస్తుందని వెల్లడించారు.తమ పోరాటానికి ఇతర ఉద్యోగ సంఘాల నుంచి మద్దతు లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

(ప్రజా వీక్షణం) రాయికల్ జూన్ 07

రాయికల్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల లో 2004-05 పదవతరగతి బ్యాచ్ విద్యార్థులు రెండు దశాబ్దాల కాలం తర్వాత ఆదివారం రాయికల్ పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో కలుసుకున్నారు తమ పాఠశాల జ్ఞాపకాలు ను పంచుకున్నారు ఆనాడు తమకు వివిధ సబ్జెక్టులను బోధించిన ఉపాధ్యాయులు నాగభూషణం మీనయ్య జయ శిరీష జ్యోతి పొన్నం రమేష్ ల బోధనాలను గుర్తు చేసుకున్నారు .ఈ సందర్భంగా 2004-05 బ్యాచ్ విద్యార్థులు పలువురు పూర్వ విద్యార్థులు తమ విజయాలకు పాఠశాల అందించిన విద్య ఉపాధ్యాయుల మార్గదర్శకత్వమే కారణమని పలువురు అన్నారు ప్రస్తుత విద్యార్థులకు విద్యా ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు ఇరవైసంవత్సరాల తర్వాత మళ్లీ కలుసుకునే అవకాశం వచ్చిందని ఆనందించారు. ఉపాధ్యాయులు పొన్నం రమేష్ మాట్లాడుతూ సమాజంలో గౌరవప్రదమైన జీవితం గడిపే స్థాయికి విద్యార్థులు ఎదగడం గర్వకారణంమని అన్నారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు గుర్రం రజిత రాణవేణి గంగమణి ఇంద్రాల రజని బైరి శ్రీకళ మచ్చ ప్రత్యక్ష రాధ రాజ్యలక్ష్మి ఉడత మానస తదితరులు పాల్గొన్నారు.



# భూపతిపూర్ లో పద్మశాలీల పోచమ్మ తీర్థాలు

(ప్రజా వీక్షణం) రాయికల్ జూన్ 7

భూపతిపూర్ లో పద్మశాలి సేవా సంఘం అధ్వర్యలో దప్పుళ్ళతో, బోనాలతో పోచమ్మ తీర్థాలు నిర్వహించారు. కార్యక్రమంలో పద్మశాలి సేవా సంఘం అధ్యక్షుడు కటుకం సతీష్, క్యాషియర్ బోగ సత్తయ్య, సెక్రటరీ వాసాల రమేష్, మాజీ సర్పంచ్ జక్కుల చంద్రశేఖర్, మార్కండేయ యూత్ అధ్యక్షులు జక్కుల సాగర్ మరియు సంఘ నాయకులు బోగ వెంకటేశం, రాజు, వెంకటాద్రి, ప్రసాద్, మధు, రమేష్ సంఘ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.



# పోలీసు - ప్రెస్ క్రికెట్ పోరు పోలీసు జట్టు ఘన విజయం

- ఆఫ్ సెంచరీ తో ఆకట్టుకున్న గార్ల ఎస్ఐ సాయికుమార్

గార్ల, జూన్ 7 (ప్రజా వీక్షణం)

పోలీస్ మరియు ప్రెస్ శాఖల మధ్య స్నేహపూర్వక సంబంధాలను మరింత బలోపేతం చేసే ఉద్దేశంతో గార్ల మండలంలోని మర్రిగూడెం మైదానంలో ఆదివారం నిర్వహించిన పోలీస్ వర్సెస్ ప్రెస్ స్నేహపూర్వక క్రికెట్ మ్యాచ్ ఉత్సాహంగా సాగింది. ఈ మ్యాచ్‌లో పోలీస్ జట్టు 20 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది.మొదట బ్యాటింగ్ చేసిన పోలీస్ జట్టు నిర్ణీత ఓవర్లలో 107 పరుగులు చేసింది. జట్టు తరఫున గార్ల ఎస్సై సాయికుమార్ అద్భుత ఆటతీరును ప్రదర్శిస్తూ 52 పరుగులతో హాఫ్ సెంచరీ సాధించారు. ఆయన కీలక ఇన్నింగ్స్‌తో జట్టుకు పోటీ స్కోరు అందించారు.108 పరుగుల విజయలక్ష్యంతో బరిలోకి దిగిన ప్రెస్ జట్టు, పోలీస్ బౌలర్ల కట్టుదిట్టమైన బౌలింగ్‌ను ఎదుర్కోలేక 87 పరుగులకే ఆలౌటైంది. దీంతో పోలీస్ జట్టు 20 పరుగుల తేడాతో విజయాన్ని కైవసం చేసుకుంది. మ్యాచ్‌లో అద్భుత ప్రదర్శన కనబరిచిన గార్ల ఎస్సై సాయికుమార్‌కు “మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్“ అవార్డు లభించింది. అలాగే బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో సమగ్ర ప్రతిభ కనబరిచిన బయ్యారం సీఐ రవీందర్‌ను మీడియా ప్రతినిధులు ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా సీఐ రవీందర్ మాట్లాడుతూ, “గెలుపోటములు కంటే పోలీస్, ప్రెస్ శాఖల మధ్య స్నేహపూర్వక వాతావరణం, పరస్పర సమన్వయం పెరగడమే ఈ మ్యాచ్ ప్రధాన ఉద్దేశం“ అని తెలిపారు.





# శ్రమ దోపిడీకి గురవుతున్న స్వీపర్లు

- ఏఐటియుసి నాయకులు శింగు

ఖమ్మం బ్యూరో (ప్రజా వీక్షణం) జూన్ 7

ఖమ్మం : ప్రభుత్వ పాఠశాలల్లో పని చేస్తున్న స్వీపర్లు శ్రమ దోపిడీకి గురవుతున్నారని ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి శింగు నర్సింహారావు తెలిపారు. రాష్ట్రంలో వివిధ పాఠశాలల్లో పని చేస్తున్న వారు 50వేల మందికి పైగా ఉన్నారని వీరికి గుర్తింపు కానీ, కనీస వేతనం కానీ దక్కడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం ఏఐటియుసి కార్యాలయం గిరిప్రసాద్ భవన్లో స్వీపర్ల జిల్లా స్థాయి సమావేశం ఎస్కె గౌస్ అధ్యక్షతన జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన శింగు -నర్సింహారావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత స్వీపర్లను గుర్తించే పరిస్థితి కూడా లేదని గత ప్రభుత్వంలో ప్రభుత్వ పాఠశాలల్లో పని చేస్తున్న స్వీపర్లను సర్వీస్ పర్సన్గా గుర్తించారని ఆయన తెలిపారు. శ్రమకు గుర్తింపు ఇవ్వలేదని, అతి తక్కువ వేతనాలు ఇచ్చి ఎక్కువ పని చేయించుకుంటున్నారని ఆయన తెలిపారు. పాఠశాలల్లో అమ్మ ఆదర్శ కమిటీల పేరుతో జాయింట్ అకౌంట్లు ఓపెన్ చేసి ఆ ఖాతాల్లో నుంచి స్వీపర్లకు వేతనాలు ఇస్తున్నారని అరకొర వేతనాల నుంచే చీపుర్లు, ఇతర సామాగ్రి ఇచ్చే పేరుతో కోత విధిస్తున్నారని తెలిపారు. స్వీపర్లకు కనీస వేతనం నెలకు రూ. 26వేలు చెల్లించాలని అది కూడా -నేరుగా స్వీపర్ల ఖాతాల్లోనే జమ చేయాలని శింగు నర్సింహారావు డిమాండ్ చేశారు. స్వీపర్ల సమస్య పట్ల ప్రభుత్వం సానుకూలంగా స్పందించకపోతే ఆందోళన చేపడతామని ఆయన తెలియజేశారు. ఈ సమావేశంలో శ్రామిక మహిళా జిల్లా బాధ్యులు సిహెచ్ సీతామహాలక్ష్మి, స్వీపర్ల సంఘం నాయకులు ఎల్. మీరా, పుల్లారావు, దేవా, అన్నపూర్ణ, శిరీష, రాణి తదితరులు పాల్గొన్నారు.




# కార్యకర్త నుంచి టీడీపీ రాజ్యసభ అభ్యర్థిగా .. చింతకాయల విజయ్ రాజకీయ ప్రస్థానం ఇదిగో!

- టీడీపీ రాజ్యసభ అభ్యర్థిగా చింతకాయల విజయ్ ఎంపికకష్టకాలంలో పార్టీకి అండగా నిలిచినందుకు దక్కిన గుర్తింపుగా వెల్లడి
- వైసీపీ ప్రభుత్వ హయాంలో సీఐడీ కేసులు, వేధింపులు ఎదుర్కొన్న విజయ్- సోషల్ మీడియా, క్షేత్రస్థాయిలో పార్టీ తరఫున గట్టిగా పోరాడిన యువనేత

(ప్రజా వీక్షణం)



విధేయత, పోరాట పటిమకు చంద్రబాబు పెద్దపీట వేశారని పార్టీ వర్గాల భావన తెలుగుదేశం పార్టీలో యువతకు, విధేయతకు, పోరాట పటిమకు ఎల్లప్పుడూ పెద్దపీట ఉంటుందని మరోసారి నిరూపితమైంది. యువనేత, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్‌కు అధినేత చంద్రబాబు రాజ్యసభ టికెట్ కేటాయించడం తెలిసిందే. కేవలం పదవి ఇవ్వడమే కాదు, పార్టీ కష్టకాలంలో వెన్నంటి నిలిచిన వారికి తగిన గుర్తింపు లభిస్తుందనే స్పష్టమైన సందేశాన్ని పార్టీ శ్రేణులకు పంపారు.

2019 నుంచి 2024 మధ్య కాలంలో నాటి వైసీపీ ప్రభుత్వ హయాంలో కేసులను ఎదుర్కొన్నా వెరవకుండా, పార్టీ తరఫున గట్టిగా నిలబడినందుకే ఈ ఉన్నత గౌరవం దక్కిందని టీడీపీ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

తెలుగుదేశం పార్టీలో సాధారణ కార్యకర్తగా ప్రయాణం మొదలుపెట్టి, నేడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్థాయికి ఎదిగిన యువనాయకుడు చింతకాయల విజయ్. క్షేత్రస్థాయి పోరాటాలు, వ్యూహాత్మక ప్రణాళికలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని రాజకీయాలకు జోడించడంలో ఆయన తనదైన ముద్ర వేశారు. చంద్రబాబు, నారా లోకేష్ నాయకత్వంలో క్రమశిక్షణ గల కార్యకర్తగా, పార్టీకి నమ్మకమైన సైనికుడిగా ఆయన తన ప్రస్థానాన్ని కొనసాగిస్తున్నారు.

### ఉన్నత విద్య నుంచి ప్రజాక్షేత్రంలోకి..

రాజకీయాల్లో రాణించాలంటే ప్రపంచస్థాయి పరిజ్ఞానం అవసరమని బలంగా నమ్మిన విజయ్, తన విద్యాభ్యాసానికి అత్యంత ప్రాధాన్యతనిచ్చారు. అమెరికాలోని జార్జ్ వాషింగ్టన్ యూనివర్సిటీ నుంచి ‘మాస్టర్స్ ఇన్ పొలిటికల్ మేనేజ్‌మెంట్‘, పుణేలోని ఎంఐటీ స్కూల్ ఆఫ్ గవర్నమెంట్ నుంచి ‘మాస్టర్స్ ఇన్ పొలిటికల్ గవర్నెన్స్‘ పట్టాలు పొందారు. జేఎన్‌టీయూ నుంచి ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్‌లో బీ.టెక్ పూర్తిచేశారు. తన ఉన్నత విద్యా పరిజ్ఞానాన్ని పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి వినియోగిస్తున్నారు. వైట్ హౌస్‌లో పాలసీ మేకింగ్‌పై ఇంటర్న్‌షిప్ చేయడం ఆయన దార్శనికతకు నిదర్శనం.

### పాదయాత్రల నుంచి సోషల్ మీడియా వరకు..

2009లో ‘యూత్ ఫర్ బాబు‘ పాదయాత్రతో మొదలైన ఆయన క్రియాశీల రాజకీయ ప్రస్థానం, పార్టీ చేపట్టిన ప్రతి కీలక కార్యక్రమంలోనూ కొనసాగింది. 2012లో చంద్రబాబు నాయుడు చేపట్టిన ‘మీ కోసం పాదయాత్ర‘, 2019లో నారా లోకేష్ చారిత్రాత్మక ‘యువగళం పాదయాత్ర‘లో యువతను సమీకరించడంలో విజయ్ కీలక పాత్ర పోషించారు. కరవు ప్రాంత రైతుల కోసం 250 కిలోమీటర్ల పాదయాత్రకు నాయకత్వం వహించి వారి సమస్యలను వెలుగులోకి తెచ్చారు.

### క్లిష్ట సమయంలో పార్టీకి అండగా..

2019 నుంచి 2024 మధ్య, తెలుగుదేశం పార్టీ ప్రతిపక్షంలో ఎదుర్కొన్న క్లిష్ట పరిస్థితుల్లో విజయ్ ముందువరుసలో నిలిచారు. అప్పటి ప్రభుత్వం తనపై, తన కుటుంబంపై సీఐడీ కేసులు పెట్టినా, ఆస్తులను ధ్వంసం చేసినా వెనకడుగు వేయలేదు. సోషల్ మీడియా వేదికగా బలమైన ‘సోషల్ మీడియా ఆర్మీ‘ని నిర్మించి, ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ, పార్టీ వాణిని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లారు. పార్టీ శ్రేణులకు ధైర్యం నూరిపోస్తూ, క్షేత్రస్థాయిలో నిరంతరం అందుబాటులో ఉన్నారు. ముఖ్యంగా నర్సీపట్నంలో ‘మేలుకో మహిళా‘ పేరుతో 10,000 మందితో నిర్వహించిన కార్యక్రమం, స్థానికంగా పార్టీ గెలుపునకు పునాది వేసింది.

### ప్రజాసేవలోనూ ముందుండి..

రాజకీయాలకే పరిమితం కాకుండా, చింతకాయల విజయ్ సామాజిక సేవలోనూ తనదైన శైలిలో పనిచేస్తున్నారు. తాను స్థాపించిన ‘అన్నపూర్ణ అక్షయపాత్ర ఫౌండేషన్‘ ద్వారా లక్షలాది మందికి భోజన సదుపాయం కల్పించారు. మారుమూల గ్రామాల్లో వైద్య శిబిరాలు, పేద విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందిస్తున్నారు. ‘డయాగ్నోస్టిక్స్ ఆన్ వీల్స్‘ కార్యక్రమంతో ప్రజల వద్దకే వైద్య పరీక్షలను తీసుకెళు_న్నారు. గిరిజన గర్భిణీ స్త్రీల కోసం ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ‘సోలార్ ట్రీ‘ ప్రాజెక్ట్ ఆయన సృజనాత్మక సేవాదృక్పథానికి నిదర్శనం.

సీనియర్ నేత, మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడి (ప్రస్తుతం అసెంబ్లీ స్పీకర్) కుమారుడిగా రాజకీయ వారసత్వాన్ని అందిపుచ్చుకున్న విజయ్, తన స్వయంకృషితో పార్టీలో ఉన్నత స్థాయికి చేరారు. చంద్రబాబు, లోకేష్ మార్గదర్శకత్వంలో విధాన నిర్ణయాల్లో భాగస్వామి కావడానికి, రాజ్యసభ సభ్యత్వం వంటి ఉన్నత బాధ్యతలు స్వీకరించి రాష్ట్రానికి సేవ చేయడానికి తాను కట్టుబడి ఉన్నట్లు ఆయన స్పష్టం చేస్తున్నారు.

# శభాష్ డాక్టర్ ఎమ్.ఎ.ఫర్హా..

- మహిళా సాధికారిక కోసం డాక్టర్ ఎంఏ ఫర్హా సేవలు అభినందనీయం..
- డాక్టర్ ఎమ్.ఎ . ఫర్హా సామాజిక సేవలను కొనియాడిన సినినటుడు సోనూ సూద్..
- డా.ఎమ్.ఎ.ఫర్హా కు సినినటుడు సోనూ సూద్ ఘన సత్కారం..

ఖమ్మం బ్యూరో (ప్రజా వీక్షణం) జూన్ 07

మహిళా సాధికారిత, బాలికలకు, మహిళలకు అక్షరాస్యత ఆవశ్యకత,నేటి సమాజంలో మహిళలకు సాంకేతిక పరిజ్ఞానం పెంపు, అంశాలు,ఇతర సామాజిక సేవల పట్ల ముందు వరుసలో ఉన్న ఖమ్మం జిల్లా కేంద్రానికి చెందిన మాజీ మిస్సెస్ ఇండియా డాక్టర్ ఎంఏ ఫర్హా సేవలు అభినందనీయమని, శభాష్ ఫర్హా అని ప్రముఖ బాలీవుడ్ సినీ నటుడు సోనూ సూద్ ఆదివారం హైదరాబాద్లో ప్రత్యేకంగా ఆమెను కలిసి అభినందించారు.. ఆమె నేటి వరకు నిర్వహించిన సామాజిక సేవలు...పలు అంశాలను అడిగి తెలుసుకుని ఆమెకు చెందిన డాక్యుమెంటరీని వీక్షించి ఆమె సేవల పట్ల ఆయన ముగ్ధులయ్యారు. ఒక ముస్లిం సామాజిక వర్గానికి చెందిన డాక్టర్ ఎం ఏ ఫర్హా... తన సామాజిక సేవలతో పాటు ప్రభుత్వ పాఠశాలలో విద్య నభ్యసిస్తున్న బాలికల సమస్యల పరిష్కారం, బాలికలకు నోట్ పుస్తకాలు, పరీక్ష సమయాల్లో వారిలో మానసిక స్థైర్యాన్ని నింపిన సందేశాలు... అనేక సామాజిక సేవా కార్యక్రమాల నిర్వహణ ప్రశంసనీయమని ఆయన ఆమె నిర్వహించిన కార్యక్రమాలకు కీప్ ఇట్ అప్ అని అన్నారు.. సమాజంలో రుగ్మతలను రూపుమాపేందుకు ఒక ముస్లిం మైనార్టీ మహిళగా... ఒక విద్యావేత్తగా.... హైకోర్టు న్యాయవాదిగా... ఆమె సేవలు భేష్ అని ఆయన ఆమెను కొనియాడారు.. ఇటీవల రెండు తెలుగు రాష్ట్రాల్లో క్విట్ సేవలను విస్తరింప చేయాలని కోరారు.

ప్రజావీక్షణం దినపత్రిక
SPORTS/ BUSINESS
08 సోమవారం, జూన్ 2026
www.prajaveekshanam.in



# టీమిండియా టీ20 కెప్టెన్సీ.. తొలిసారి స్పందించిన శ్రేయస్ అయ్యర్

భారత టీ20 జట్టుకు కొత్త కెప్టెన్‌గా శ్రేయస్ అయ్యర్ నియామకంఇదొక గొప్ప గౌరవమంటూ బీసీసీఐకి కృతజ్ఞతలు తెలిపిన అయ్యర్ర్లాండ్, ఇంగ్లండ్ పర్యటనలతో పాటు ఆసియా గేమ్స్‌కు అయ్యర్ సారథ్యంభారత టీ20 క్రికెట్ జట్టుకు కొత్త కెప్టెన్‌గా శ్రేయస్ అయ్యర్ ఎంపికైన విషయం తెలిసిందే. ఈ కీలక బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన తొలిసారిగా స్పందించారు. రానున్న ఐర్లాండ్, ఇంగ్లండ్ పర్యటనలతో పాటు 2026 ఆసియా గేమ్స్‌లోనూ టీమిండియాను అయ్యర్ నడిపించనున్నాడు. ముంబై టీ20 లీగ్‌లో ఓ మ్యాచ్ అనంతరం మాట్లాడిన అయ్యర్, తనపై నమ్మకం ఉంచిన బీసీసీఐకి కృతజ్ఞతలు తెలిపాడు.దేశానికి నాయకత్వం వహించే అవకాశం రావడం గొప్ప గౌరవంగా భావిస్తున్నానని పేర్కొన్నాడు. "భారత్‌కు ప్రాతినిధ్యం వహించడమే ప్రత్యేకం. అలాంటిది ఇప్పుడు జట్టుకు నాయకత్వం వహించడం మరింత ఆనందాన్ని ఇస్తోంది. కేవలం పరుగులు చేయడమే కాకుండా, కెప్టెన్సీతో జట్టును విజయాల బాట పట్టించడం 'ఐసింగ్ ఆన్ ది కేక్' లాంటిది. ఇన్నేళ్లుగా నాపై అభిమానులు చూపిస్తున్న ప్రేమ, మద్దతుకు ఎప్పుడూ రుణపడి ఉంటాను" అని శ్రేయస్ అయ్యర్ వ్యాఖ్యానించాడు.కెప్టెన్సీ మార్పుపై చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్ వివరణ మరోవైపు కెప్టెన్సీ మార్పుపై చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్ స్పష్టత ఇచ్చాడు. రాబోయే టీ20 ప్రపంచకప్‌ను దృష్టిలో ఉంచుకుని, భవిష్యత్ నాయకత్వాన్ని సిద్ధం చేయాలనే లక్ష్యంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన వివరించాడు. సూర్యకుమార్ యాదవ్‌ను కెప్టెన్సీ నుంచి తప్పించడం తేలికైన నిర్ణయం కాదని అగార్కర్ అంగీకరించాడు. అయితే, జట్టు దీర్ఘకాలిక ప్రయోజనాల దృష్ట్యా ఈ మార్పు అవసరమైందని తెలిపాడు."అన్ని ఫార్మాట్లలో శ్రేయస్ అయ్యర్ స్థిరంగా రాణిస్తున్నాడు. అతడిలో మంచి నాయకత్వ లక్షణాలు ఉన్నాయి. ఈ అంశాలను పరిగణనలోకి తీసుకుని అతడికి సారథ్య బాధ్యతలు అప్పగించాం" అని అగార్కర్ పేర్కొన్నాడు. ఈ కొత్త బాధ్యతతో శ్రేయస్ అయ్యర్ ముందు పెద్ద సవాలు ఉంది. కెప్టెన్‌గా తనను తాను నిరూపించుకోవడంతో పాటు రాబోయే కీలక టోర్నమెంట్లలో జట్టును విజయపథంలో నడిపించాల్సిన గురుతర బాధ్యత అతడిపై ఉంది.

# వైభవ్ సూర్యవంశీకి బంపరాఫర్.. యువ కెరటం కోసం బీసీసీఐ కీలక నిర్ణయం



15 ఏళ్లకే టీమిండియాలోకి వచ్చిన యువ సంచలనం వైభవ్ ఇంగ్లండ్, ఐర్లాండ్ పర్యటనలకు తల్లిదండ్రులను తీసుకెళ్లేందుకు అనుమతి వారి ప్రయాణ ఖర్చులన్నీ బీసీసీఐయే భరిస్తుందని ప్రకటన భారత క్రికెట్‌లో సంచలనం సృష్టించిన 15 ఏళ్ల యువ బ్యాటర్ వైభవ్ సూర్యవంశీకి బీసీసీఐ అండగా నిలిచింది. ఐపీఎల్‌లో అద్భుత ప్రదర్శనతో తొలిసారి జాతీయ జట్టుకు ఎంపికైన వైభవ్, రాబోయే ఐర్లాండ్, ఇంగ్లండ్ పర్యటనలకు తన తల్లిదండ్రులను వెంట తీసుకెళ్లేందుకు బీసీసీఐ అనుమతి ఇచ్చింది. అంతేగాక వారి ప్రయాణ ఖర్చులన్నీ బోర్డే భరిస్తుందని ప్రకటించింది.స్పోర్ట్‌స్టార్ కథనం ప్రకారం అంతర్జాతీయ క్రికెట్ ఒత్తిడిని, కొత్త వాతావరణాన్ని తట్టుకుని నిలబడటానికి కుటుంబ సభ్యుల తోడు అతనికి ఎంతో సహాయపడుతుందని బీసీసీఐ భావిస్తోంది. "అతను ఇంకా చిన్నపిల్లవాడు కావడంతో కొత్త వాతావరణంలో సులభంగా సర్దుకుపోవడానికి అతని తల్లిదండ్రులను కూడా వెంట తీసుకెళ్లేందుకు అనుమతించాం. వారి ప్రయాణ ఖర్చులన్నీ బోర్డే భరిస్తుంది" అని బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా వెల్లడించినట్లు ఆ కథనం పేర్కొంది. ప్రస్తుతం వైభవ్, ట్రై-నేషన్ సిరీస్ కోసం ఇండియా-ఏ జట్టుతో కలిసి శ్రీలంక పర్యటనలో ఉన్నాడు.ఐపీఎల్ 2026 సీజన్‌లో రాజస్థాన్ రాయల్స్ తరపున ఆడిన వైభవ్ సూర్యవంశీ అసాధారణ ప్రదర్శనతో అందరి దృష్టిని ఆకర్షించాడు. ఈ టోర్నీలో మొత్తం 776 పరుగులు సాధించి, టాప్ స్కోరర్‌గా ఆరెంజ్ క్యాప్ అందుకున్నాడు. ఇందులో ఒక సెంచరీ, ఐదు హాఫ్ సెంచరీలు ఉన్నాయి. అంతేగాక 'మోస్ట్ వాల్యుబుల్ ప్లేయర్', 'ఎమర్జింగ్ ప్లేయర్' అవార్డులను కూడా గెలుచుకున్నాడు. ఈ అద్భుత ప్రదర్శనే అతనికి ఐర్లాండ్, ఇంగ్లండ్, ఆసియా క్రీడల కోసం టీమిండియా టీ20 జట్టులో చోటు కల్పించింది.వైభవ్ తనను తానే ఎంపిక చేసుకున్నాడు: చీఫ్ సెలక్టర్ అగార్కర్ ఈ యువ ఆటగాడి ఎంపికపై చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్ ప్రశంసల వర్షం కురిపించాడు. "వైభవ్ తన ప్రదర్శనతో తనను తానే జట్టులోకి ఎంపిక చేసుకున్నాడు. అతని గురించి మేం ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ప్లేఆఫ్స్‌లో దాదాపు ఒంటిచేత్తో రాజస్థాన్ రాయల్స్‌ను నడిపించాడు. అంత పోటీ, ఒత్తిడి ఉండే ఐపీఎల్‌లో ఒక యువ ఆటగాడు ఈ స్థాయిలో రాణించడం అసాధారణం. అతను మ్యాచ్ గమనాన్ని మార్చగల సత్తా ఉన్న ఆటగాడు. అందుకే అతనిపై మాకు భారీ అంచనాలు ఉన్నాయి" అని అగార్కర్ స్పష్టం చేశాడు.



# 19 ఏళ్ల పిన్న వయసులో ఫ్రెంచ్ ఓపెన్ గెలిచిన రష్యన్ భామ


ఫ్రెంచ్ ఓపెన్ మహిళల సింగిల్స్ టైటిల్ గెలిచిన మిర్రా ఆండ్రీవా1992లో సెలెస్ తర్వాత ఈ ఘనత సాధించిన పిన్న వయస్కురాలిగా రికార్డుఫైనల్‌లో క్వాలిఫయర్ మాయా స్వాలిన్‌స్కాపై 6-3, 6-2 తేడాతో విజయంఆండ్రీవాకు ఇదే తొలి గ్రాండ్‌స్లామ్ టైటిల్‌టెన్నిస్ ప్రపంచంలో సరికొత్త తార ఉదయించింది. రష్యాకు చెందిన 19 ఏళ్ల మిర్రా ఆండ్రీవా ఫ్రెంచ్ ఓపెన్ మహిళల సింగిల్స్ టైటిల్‌ను కైవసం చేసుకుని చరిత్ర సృష్టించారు. శనివారం జరిగిన ఫైనల్ పోరులో పోలండ్ క్వాలిఫయర్ మాయా స్వాలిన్‌స్కాపై 6-3, 6-2 తేడాతో నేరుగా సెట్లలో విజయం సాధించారు. ఈ విజయంతో, 1992లో మోనికా సెలెస్ తర్వాత ఫ్రెంచ్ ఓపెన్ గెలుచుకున్న అతి పిన్న వయస్కురాలిగా ఆండ్రీవా సరికొత్త రికార్డును నెలకొల్పారు.ఫిలిప్ చాట్రియర్ కోర్టులో జరిగిన ఈ తుదిపోరులో ఆండ్రీవా అద్భుతమైన ప్రదర్శన కనబరిచారు. కేవలం గంటా 22 నిమిషాల్లోనే మ్యాచ్‌ను ముగించి తన తొలి గ్రాండ్‌స్లామ్ టైటిల్‌ను సొంతం చేసుకున్నారు. టోర్నీ ఆద్యంతం కేవలం ఒక్క సెట్ మాత్రమే కోల్పోయిన ఆండ్రీవా, ఫైనల్‌లో 25 విన్నర్లతో పూర్తి ఆధిపత్యం ప్రదర్శించారు.మరోవైపు, టోర్నమెంట్‌లో వరుస విజయాలతో ఫైనల్ వరకు దూసుకొచ్చిన క్వాలిఫయర్ మాయా స్వాలిన్‌స్కా పోరాటం ఫలించలేదు. అయితే, ఓపెన్ ఎరాలో ఫ్రెంచ్ ఓపెన్ ఫైనల్‌కు చేరిన తొలి క్వాలిఫయర్‌గా ఆమె రికార్డు సృష్టించారు. ఈ ప్రదర్శనతో మాయా తన కెరీర్ బెస్ట్ 21వ ర్యాంకుకు చేరుకోనుండగా, విజేత ఆండ్రీవా 6వ ర్యాంకుకు చేరుకోనున్నారు. ఛాంపియన్‌గా నిలిచిన ఆండ్రీవాకు 2.8 మిలియన్ యూరోలు, రన్నరప్‌గా నిలిచిన మాయాకు 1.4 మిలియన్ యూరోల ప్రైజ్‌మనీ లభించింది. ఈ విజయంతో ప్రస్తుత తరం మేటి క్రీడాకారిణిగా ఆండ్రీవా టెన్నిస్ ప్రపంచంలో తన స్థానాన్ని సుస్థిరం చేసుకున్నారు.



# అరంగేట్రంలోనే మానవ్ సుతార్ అదుర్స్.. ఆఫ్ఘన్‌పై పట్టుబిగించిన భారత్


మొహాలీలో భారత్-ఆఫ్ఘన్ ఏకైక టెస్టు564 పరుగుల భారీ స్కోరు వద్ద తొలి ఇన్నింగ్స్ డిక్లేర్ చేసిన భారత్‌కెరీర్ లో తొలి టెస్టు ఆడుతున్ స్పిన్నర్ మానవ్ సుతార్‌కు 3 వికెట్లురెండో రోజు ఆట ముగిసేసరికి ఆఫ్ఘనిస్థాన్ 113/5451 పరుగుల భారీ ఆధిక్యంలో టీమిండియాఫాలో-ఆన్ గండంలో ఆఫ్ఘన్ జట్టుఆఫ్ఘనిస్థాన్‌తో జరుగుతున్న ఏకైక టెస్టు మ్యాచ్‌లో టీమిండియా పూర్తి ఆధిపత్యం ప్రదర్శిస్తోంది. తొలి ఇన్నింగ్స్ లో భారీ స్కోరు సాధించిన గిల్ సేన, అనంతరం బౌలింగ్‌లోనూ చెలరేగి ఆఫ్ఘన్ జట్టును పీకల్లోతు కష్టాల్లోకి నెట్టింది. రెండో రోజు ఆట ముగిసే సమయానికి ఆఫ్ఘనిస్థాన్ 5 వికెట్ల నష్టానికి 113 పరుగులు చేసింది. భారత జట్టు కంటే ఇంకా 451 పరుగులు వెనుకబడి ఉంది. అరంగేట్రం చేసిన లెఫ్టార్మ్ స్పిన్నర్ మానవ్ సుతార్ 3 వికెట్లతో అద్భుత ప్రదర్శన చేశాడు.అంతకుముందు, 564/8 పరుగుల వద్ద భారత్ తన తొలి ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసింది. వాషింగ్టన్ సుందర్ (52 నాటౌట్) బాధ్యతాయుతమైన అర్ధశతకం సాధించగా, మహమ్మద్ సిరాజ్ (22) మెరుపు ఇన్నింగ్స్ ఆడాడు. సుందర్ హాఫ్ సెంచరీ పూర్తి కాగానే కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసి, బౌలర్లకు రెండు సెషన్ల సమయం ఇచ్చాడు.తొలి ఇన్నింగ్స్ ఆడేందుకు బరిలో దిగిన ఆఫ్ఘనిస్థాన్ ఆదిలోనే తడబడింది. పదునైన బంతులతో అదరగొట్టిన మానవ్ సుతార్, అబ్దుల్ మాలిక్‌ను తన తొలి వికెట్‌గా పెవిలియన్‌కు పంపాడు. ఆ తర్వాత ప్రసిద్ధ్ కృష్ణ నిప్పులు చెరిగే బంతితో సెదిఖుల్లా అటల్ వికెట్ తీశాడు. కట్టుదిట్టమైన బౌలింగ్‌తో బ్యాటర్లపై ఒత్తిడి పెంచిన సుతార్, రహ్మానుల్లా గుర్బాజ్‌ను కూడా ఔట్ చేశాడు.ఒకవైపు వికెట్లు పడుతున్నా, రహ్మత్ షా (43 నాటౌట్) ఒంటరి పోరాటం చేశాడు. ఈ క్రమంలోనే టెస్టు క్రికెట్‌లో 1000 పరుగులు పూర్తి చేసుకున్న తొలి ఆఫ్ఘన్ ఆటగాడిగా రికార్డు సృష్టించాడు. కెప్టెన్ హష్మతుల్లా షాహిదితో కలిసి 36 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పినప్పటికీ, ప్రసిద్ధ్ కృష్ణ అతడిని ఎల్బీడబ్ల్యూగా వెనక్కి పంపాడు. కాసేపటికే అఫ్సర్ జజాయ్, సుతార్ బౌలింగ్‌లో రిటర్న్ క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు. దీంతో ఆఫ్ఘనిస్థాన్ ఫాలో-ఆన్ గండంలో పడింది. రేపు ఆటకు మూడు రోజు కాగా, ఆఫ్ఘన్ జట్టును వీలైనంత త్వరగా ఆలౌట్ చేయాలని టీమిండియా భావిస్తోంది.

# ఆఫ్ఘన్‌తో టెస్టు.. 564 పరుగుల వద్ద భారత్ ఇన్నింగ్స్ డిక్లేర్



ఆఫ్ఘనిస్థాన్‌తో ఏకైక టెస్టులో భారత్ భారీ స్కోరు564/8 వద్ద తొలి ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసిన టీమిండియాశతకాలతో మెరిసిన శుభ్‌మన్ గిల్, కేఎల్ రాహుల్‌రిషభ్ పంత్, సాయి సుదర్శన్ అర్ధశతకాలుఆఫ్ఘన్ బౌలర్ సలీం సఫీ 6 వికెట్ల ప్రదర్శనఆఫ్ఘనిస్థాన్‌తో జరుగుతున్న ఏకైక టెస్టు మ్యాచ్‌లో భారత జట్టు భారీ స్కోర్ సాధించింది. రెండో రోజు ఆట రెండవ సెషన్‌లో టీమిండియా తమ తొలి ఇన్నింగ్స్‌ను 8 వికెట్ల నష్టానికి 564 పరుగుల భారీ స్కోరు వద్ద డిక్లేర్ చేసింది. భారత బ్యాటర్లు శుభ్‌మన్ గిల్ (126), కేఎల్ రాహుల్ (101) శతకాలతో కదం తొక్కారు.ఈ మ్యాచ్‌లో భారత బ్యాటర్లు పూర్తి ఆధిపత్యం చేలాయించారు. గిల్, రాహుల్ సెంచరీలతో బలమైన పునాది వేయగా, మిడిలార్డర్‌లోనూ పరుగుల వరద కొనసాగింది. రిషభ్ పంత్ (81), సాయి సుదర్శన్ (81) అర్ధశతకాలతో రాణించి జట్టు స్కోరును మరింత పెంచారు. వాషింగ్టన్ సుందర్ 52 పరుగులతో అజేయంగా నిలిచాడు.మహ్మద్ సిరాజ్ 12 బంతుల్లోనే 22 పరుగులు చేయడం విశేషం. అందులో 4 ఫోర్లు, 1 సిక్సు ఉండడం సిరాజ్ దూకుడుకు నిదర్శనం. కొత్త కుర్రాడు మానవ్ సుతార్ 2 ఫోర్లు, 2 సిక్సుల సాయంతో 28 పరుగులు చేశాడు. భారత బ్యాటర్లు విజృంభించినప్పటికీ, ఆఫ్ఘనిస్థాన్ బౌలర్ మహ్మద్ సలీం సఫీ తన అద్భుతమైన బౌలింగ్ ప్రదర్శనతో ఆకట్టుకున్నాడు.

# భాషా శాస్త్రవేత ఆచార్య భద్రిరాజు కృష్ణమూర్తి సాహిత్య సేవ



ఆచార్య భద్రిరాజు కృష్ణమూ

ప్రకాశం నుంచి ఫిలడెల్ఫియా వరకు ప్రస్థానం ఇరవయ్యవ శతాబ్దపు భాషాశాస్త్ర కోవిదులలో ఎన్నదగ్గ వ్యక్తి.భాషా శాస్త్రాన్ని సమగ్రంగా అధ్యయనం చేసి, అధ్యాపనం చేయగల సత్తా నిరూపించుకున్న పండితుడు భద్రిరాజు కృష్ణమూర్తి.ద్రావిడ భాషాశాస్త్రవిజ్ఞానిగా ఈయన ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందాడు.గత శతాబ్దంలో ఆధునిక శాస్త్ర పద్ధతులలో ద్రావిడభాషా పరిశోధనను జరిపి ద్రావిడభాషాధ్యయన రంగానికి శాస్త్రీయతను కూర్చి స్థిరమైన పునాది ఏర్పరచిన వారిలో ముఖ్యులు.ఈయన 2003లో రచించిన ద్రవిడియన్ లాంగ్వేజెస్ పుస్తకం గత రెండు శతాబ్దాల్లో ద్రావిడ భాషాధ్యనంలో సాధించిన అభివృద్ధిని సాధికారకంగా చర్చించి నేటి తరం ద్రావిడ భాషా శాస్త్రజ్ఞుల పాలిటి ప్రమాణ గ్రంథంగా నిలిచిందని చెప్పవచ్చు. ద్రావిడ భాషా తత్వాన్ని గురించి,తెలుగు ధాతువుల ప్రాతిపదిక స్వరూప స్వభావాల గురించి,తెలుగు భాష నవీకరణ గురించి ఎన్నెన్నో పరిశోధనా గ్రంధాలు, వ్యాసాలు రచించాడు.నేటి భారతీయ భాషాశాస్త్రవేత్తల్లో,మౌలిక భాషా పరిశోధకుల్లో,ఆధునిక నిఘంటు నిర్మాతల్లో అగ్రగణ్యులయి ప్రపంచప్రఖ్యాతి పొందిన ఒకే ఒక్కరు భద్రిరాజు కృష్ణమూర్తిగారు.గిడుగు గురజాడల వారసులుగా వ్యావహారిక భాషోద్యమ లక్ష్యాన్ని,సర్వోన్నత విద్యాస్థాయివరకు విస్తరింపజేసి కృతకృత్యులయి తెలుగు భాష సమగ్రాభివృద్ధికి బహు విధాలుగా కృషి చేసారు. తెలుగు మధ్య ద్రావిడ కుటుంబ భాష అని నిరూపించిన భద్రిరాజు.భాషాశాస్త్ర పరిశోధనల్లో మకుటం లేని మహారాజు.తెలుగులో వృత్తి మాండలికాలే తప్ప కుల మాండలికాలు లేవని రుజువుచేసిన ఘనతా ఆయనదే.వ్యవసాయ,చేనేత వృత్తి మాండలిక పదకోశాలూ భద్రిరాజు సంపాదకత్వంలోనే రూపుదిద్దుకున్నాయి.

### బాల్యం ఉద్యోగం

కృష్ణమూర్తిగారు 1928 జూన్ 19వ తేదీన ఒంగోలులో జన్మించారు.తల్లి భారతమ్మ,తండ్రి సుబ్రహ్మణ్యం,భార్య శ్యామల. భద్రిరాజు గారు ఆంధ్ర విశ్వవిద్యాలయంలో, తెలుగులో బి.ఏ.(ఆనర్స్) తో పట్టభద్రులై అక్కడే అధ్యాపకులుగా నియుక్తులయ్యారు.ఆ తరువాత అమెరికా వెళ్ళి యూనివర్సిటీ ఆఫ్ పెన్సిల్వేనియాలో భాషాశాస్త్రంలో స్నాతకోత్తర స్థాయి పట్టా పొంది (1955), తెలుగు క్రియా ప్రాతిపదికల మీద పరిశోధన చేసి పిహెచ్.డి. డిగ్రీ అందుకున్నారు (1957). తిరిగి వచ్చిన తరువాత శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో రీడర్‌గా పని చేసిన మీదట ఉస్మానియా విశ్వవిద్యాలయంలో భాషాశాస్త్ర స్థాపకాచార్యులుగా ప్రవేశించారు (1962).ఆనాడే వారు దానికి గట్టి పునాది వేసి ఉన్నత భాషా శాస్త్ర అధ్యయన కేంద్రంగా అభివృద్ధి చేశారు. ఫేకల్టి ఆఫ్ ఆర్ట్స్ డీన్‌గా (1973-76), యూనివెర్సిటీ సిండికేట్ సభ్యులుగా (1971-75), ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సోషల్ సైన్స్ రీసర్చ్ దక్షిణప్రాంతీయ కేంద్ర గౌరవ సంచాలకులుగా (1978-1982) వారు వివిధ పదవులను సమర్ధంగా నిర్వహించారు.హైదరాబాదు కేంద్రీయ విశ్వవిద్యాలయానికి వైస్ ఛాన్సలరుగా ఏడేళ్ళు పని చేసి (1986-93) దాని సర్వతోముఖాభివృద్ధికి పాటుపడ్డారు.అటు మీదట అదే విశ్వవిద్యాలయంలో ఆరేళ్ళ పాటు గౌరవాచార్యులుగా ఉన్నారు.

### ఇతర దేశాలు ఆహ్వానాలు

అనేక విదేశీయ విద్యాలయాలు,అమెరికా, జపాన్,జర్మనీ,రష్యా వంటి దేశాల్లోని సంస్థలూ భద్రిరాజు వారిని ఆచార్య పదవితో ఆహ్వానించాయి.వాటిలో స్టాన్‌ఫర్డ్‌లోని సెంటర్ ఫర్ ఆడ్వాన్స్ స్టడీ ఇన్ ద బిహేవియరల్ సైన్సెస్, ప్రిన్స్టన్‌లోని ఇన్‌స్టిట్యూట్ ఫర్ అడ్వాన్స్ స్టడీ, జర్మనీలోని (లీప్‌జిగ్) మాక్స్ ప్లాంక్ ఇన్స్టిట్యూట్ ఇన్ ఇవల్యూషనరీ ఆంత్రొపాలజీ ప్రత్యేకంగా చెప్పుకోవలసినవి. వీటికి తోడు కృష్ణమూర్తిగారి విశిష్టతను సూచించే విధంగా అనేక పదవీ గౌరవాలు వారికి దక్కాయి.లింగ్విస్టిక్ సొసైటీ ఆఫ్ ఇండియాకు,ద్రవిడియన్ లింగ్విస్టిక్స్ అసోసియేషన్‌కు అధ్యక్ష పదవులు,లింగ్విస్టిక్ సొసైటీ అఫ్ అమెరికా వరిష్ఠ గౌరవ సభ్యత్వం,డిల్లీలోని సాహిత్య అకాడమి కార్యనిర్వాహక వర్గ సభ్యత్వం, తరువాత సదస్యత (ఫెల్లోషిప్) మాత్రమే కాక యునైటెడ్ కిండంలోని రాయల్ సొసైటీ అఫ్ ఎడింబర్ వరిష్ఠ విశిష్ట సభ్యత్వం కూడా ఈ సందర్భంలో చెప్పుకోదగ్గది. 2004లో మొత్తం భారతీయుల్లో ఈ గౌరవాన్ని పొందినవారు భద్రిరాజు కృష్ణమూర్తిగారొక్కరే.సాధారణంగా అమెరికాలో పీహెచ్‌డీకి నాలుగేళ్లు పడుతుంది. కృష్ణమూర్తి మాత్రం రెండేళ్లలోనే పరిశోధన పూర్తిచేశారు. 1957లో డాక్టరేటు పట్టా అందుకున్నారు.ఈ సిద్ధాంత పత్రంలోనే తెలుగు మధ్య ద్రావిడ భాష అని శాస్త్రీయంగా రుజువు చేశారు.

### గౌరవాలు

కొత్త డిల్లీలోని ఇండియన్ కౌన్సిల్ ఫర్ సోషల్ సైన్స్ రిసర్చ్‌లో తెలుగు అకాడమి (హైదరాబాదు),సెంట్రల్ ఇన్స్టిట్యూట్ అఫ్ ఇంగ్లిష్ అండ్ ఫారన్ లాంగ్వేజస (హైదరాబాదు) వంటి సంస్థల పాలక మండళ్ళలో అమెరికన్ ఇన్స్టిట్యూట్ అఫ్ ఇండియన్ స్టడీస్ (కొత్త డిల్లీ) తాలూకు ఇండియన్ అడ్వైజరీ కమిటీలో నేషనల్ ఇన్స్టిట్యూట్ అఫ్ రూరల్ డెవలప్‌మెంట్ (హైదరాబాదు) భారత ప్రభుత్వపు ప్రణాళికా సంఘంలోని వర్కింగ్ గ్రూప్ అఫ్ లాంగ్వేజస లోను వీరు సభ్యులు.తెలుగు ధ్వనుల ఉచ్చారణ గురించి ఇండియన్ స్టాటిస్టికల్ ఇన్ స్టూట్‌లో వీరు చేసిన కృషి విశిష్టమయినది.భారత కేంద్ర సాహిత్య అకాడెమీ నిర్వాహక సభ్యుడుగా కూడా కొంతకాలం పనిచేసాడు.దేశవిదేశాల్లోని అనేక ఉన్నత విద్వత్ సంస్థల నుండి ఇంత గుర్తింపూ ఇన్ని గౌరవాలూ పొందిన వారు కోట్ల మందికి ఒక్కరుండటం అరుదు! అంతటి మాన్యత నందిన కృష్ణమూర్తిగారి మహత్తర కృషి వారు రచించిన వివిధ గ్రంథాల్లో పరిశోధనా వ్యాసాల్లో ప్రస్ఫుటమవుతుంది.

### ఆరు దశాబ్దాల కృషి

భద్రిరాజు కృష్ణమూర్తిగారు దాదాపు ఆరు దశాబ్దాల నుంచి నిర్విరామంగా చేస్తూ వచ్చిన అసదృశమయిన కృషిలో వారి ఘనతను నిరూపించే విశిష్టతలు అనేకం దీపిస్తాయి. భారతదేశం మొత్తం మీద తొలిసారిగా విదేశాల్లో భాషాశాస్త్రాధ్యనం చేసి పరిశోధన కావించారు భద్రిరాజు కృష్ణమూర్తి. భాషాశాస్త్ర సిద్ధాంతాల అనువర్తనం గాని,వివిధ కోణాల్లో భాషాధ్యయనం గాని, భారతీయ భాషల్లో మరో భాషలోనూ జరగనంత కృషి తెలుగు జరగడానికి ప్రధాన కారకులు వీరే.దక్షిణాసియా భాషల్లో ఆధునిక భాషా శాస్త్ర పద్ధతిలో వృత్తిపదకోశాల నిర్మాణం తొలిసారిగా తెలుగులోనే జరగడానికి కారకులు వీరు.తెలుగులోని ఆధునిక భాషా మండలాలను వర్గమాండలికాల స్వరూపాన్ని తొలిసారి శాస్త్రీయంగా నిరూపించినవారూ ప్రమాణ భాషా లక్షణాలనూ ప్రయోజనాలనూ నిర్దిష్టంగా నిర్వచించి స్పష్టపరిచిన వారు కృష్ణమూర్తిగారు.అన్ని స్థాయిల పాఠ్య పుస్తకాల్లోను వాడుక భాషను ప్రవేశపెట్టడానికి జరిగిన ప్రయత్నంలో సఫలత సాధించి సత్ఫలితాలు చూపించారు. విదేశీయులకు వివిధ భాషీయులకు ఇంగ్లీష్ ద్వారా తెలుగు బోధించడానికి సాధన సామగ్రిని తయారు చేశారు. తెలుగు,ఇంగ్లీష్ నిఘంటు నిర్మాణానికి పూనుకున్నారు. తెలుగు అకాడమి చేపట్టిన సామాజిక భాషా పరిశీలన పథకానికి స్వరూప స్వభావాలను,విధివిధానాలు నిర్ణయించారు.ఆధునికమైన తెలుగు భాషకు ఇంగ్లీషులో (గ్విన్ గారితో కలిసి) వ్యాకరణ గ్రంథం రచించారు.


భాషాయోజనావశ్యకతను, భాషాభివృద్ధి వ్యూహాలను విపులంగా చర్చించారు. తెలుగులోనూ ఇతర భారతీయ భాషల్లోను ప్రతికా భాషలో కనిపించే నూతన పద కల్పన విధానాలను పరిశీలించడానికి వీరు దేశంలో ప్రప్రథమంగా ఒక జాతీయ సదస్సు నిర్వహించి దాని ఫలితాలను పుస్తకరూపంలో ప్రచురించారు.దీని ప్రేరణవల్ల పత్రికాభాష ఒక ప్రత్యేక పరిశోధన రంగంగా దేశంలో విస్తరించింది.చదువురాని వయోజనులకు తెలుగు నేర్పడానికి తగిన పుస్తకాలను శాస్త్రీయంగా తయారు చేశారు.


### మాండలికాల సేకరణ

అమెరికా నుంచి వచ్చాక, భాషాశాస్త్రంలో భద్రిరాజు పాండిత్యానికి గుర్తింపుగా ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ సభ్యత్వం లభించింది. సమకాలీన భాష మీద పరిశోధనలు చేయించటం, వాటి ఆధారంగా సమగ్ర తెలుగు కోశాన్ని నిర్మించటం లక్ష్యంగా వృత్తి పదకోశాల నిర్మాణానికి ఒక ప్రణాళిక తయారు చేయమని అకాడమీ ఆయనకు సూచించింది. దాంతో తెలుగునాట వాడుకలో ఉన్న వ్యవసాయ వృత్తి పదకోశం రూపకల్పనకు పూనుకున్నారు.ఈ కృషిలో చేకూరి రామారావు,లింగుట్ల కోనేటప్ప,తూమాటి దొణప్పల సహకారం తీసుకున్నారు. నాలుగేళ్లలో వ్యవసాయ వృత్తిపదకోశం పూర్తయింది. 600 పుటల ఈ గ్రంథం ఓ అపూర్వమైన ప్రయత్నమని అప్పట్లో ప్రశంసలు వచ్చాయి. అకాడమీ సభ్యుడుగా ఉన్నప్పుడే,అబ్బూరి రామకృష్ణారావు,దివాకర్ల వేంకటావధానితో కలిసి తిక్కన పదప్రయోగ కోశ రూపకల్పనలో పాలుపంచుకున్నారు కృష్ణమూర్తి.

# పార్లమెంటునేలుతున్న దండం సెంగోల్










ప్రజాస్వామిక ప్రభుత్వం రాజరికపుటాచారాలను కొత్తగా ఇపుడు స్వీకరించడం అనుచితం. తగని పని. ఒక మతచిహ్నం రాజ్యాధికార లాంఛనమా? అయితే మిగతా మతాల సంగతేమిటి? ఇంకా ప్రజాస్వామ్య ప్రభుత్వానికి రాచరికపు వాసనలు పోలేదు. ప్రజాస్వామిక సంస్కృతి అలవడనే లేదు.

ఇంకా రాచరికాల పేర్లే చలామణిలో ఉన్నాయి. ఎందుకో ప్రత్యామ్నాయాల కొరకు ప్రయత్నించలేదు. పాత అలవాట్లు వదులుకోలేదు. మళ్ళీ రాజరికపు మాయముంతలోంచి రాజదండం ప్రత్యక్షమైంది. ఎటువైపు మన ప్రజాస్వామ్యం. ఎందుకీ మార్పు?

ఇట్ల దండాన్ని ధరించడం రాచరికపు ఆనవాయితీ. రాజచిహ్నాలలో ప్రధానం. అధికారానికి గుర్తు. రాజదండమే రాజుకు అధికారాన్నిస్తుందని నమ్మిక. రాజుగా ఏలబోయే ఉత్తరాధికారి 'దండ గ్రహణం' చేయాలి.

ఆచారం. పండితులు, గురువులు, పూజారులు, అధికారులు ధరించేవి కూడా దండాలే. వేద కాలంలోనే ధర్మదండం వుండేదని దాన్ని 'మిత్రవరుణ దండమంటా'రని ప్రసిద్ధ చరిత్రకారిణి రేఖారావుగారు రాసారు.

శివుని చేతిలో 'సెంగోల్' ఉండేదా? పట్టడక్కల్ లోనే తాండవ శివుని చేతిలో కనిపిస్తున్నది.( విరూపాక్ష దేవాలయం పట్టడకల్, 8వ శతాబ్దం ) దండం చివర నంది ఉండడం విశేషం.

శివుడు తన వాహనమైన నంది ఉన్న దండాన్నెందుకు ధరించాడు. శివుని తాండవానికి ఆ పేరు రావడానికి శివుడు తన ప్రధాన పరివారజనుడైన 'తండు'నికి నాట్యవిన్యాసమైన ఊర్ధ్వజాను కరణాన్ని బోధించాడట. తండునికి బోధించిన నాట్యమే తాండవమైందని రేఖారావుగారి వివరణ. తండుడే ఈ నాట్యశాస్త్రాన్ని భరతునికి బోధించాడు. తండునితో ఉన్నవాడు నంది. నంది అమోఘమైన నాట్యవేత్త. నందిని నందికేశుడని ఈశ్వరునితో సమంగా సంబోధిస్తారు. శైవశాఖలలో నందీశ్వర మతం ఉందని విన్నాను. శివుడు తన నాట్యం ద్వారానే నందికి జ్ఞానబోధ చేసాడని.

కొన్ని దేవాలయాలలోని శిల్పాలలో అధికార నంది ఒకరు. నంది మానవరూపంలో దండం ధరించి, నిలబడి, లేదా ఆసనస్థితిలో కనిపిస్తాడు. నంది అనుమతి లేనిదే శివదర్శనం జరుగదు. నందిదండాన్ని, సెంగోల్ ను శివుడెందుకు ధరించాడు. ఇది కొత్త ప్రతిమాలక్షణం. అంతకుముందు మనకు ఎక్కడా కూడా సెంగోల్ తో కనిపించడు శివుడు. బాదామీ చాళుక్య శిల్పాలలో కొన్ని శిల్పాల వెనక నందితల తప్పనిసరిగా వుండడం చూడవచ్చు. ఇది ఒక సింబాలిక్ ప్రజంటేషన్.

నందివున్న దండాన్ని అధికారదండంగా గౌరవించేది శైవులలో కొందరు. నందిని అధికారనందిగా, అతని చేతిలోని దండాన్ని అధికారదండంగా గౌరవించడం ఒక ఆచారంగా వస్తున్నది. చోళుల పాలనాకాలంలో సెంగోల్ ప్రసిద్ధికెక్కింది. ఈ దండాన్ని కేవలం రాజు మాత్రమే ధరించడం లేదు. గురువులు, మతాధిపతులు ధరిస్తున్నారు. దాన్నిపుడు రాజదండమనడం విశేషం.

# సుందరయ్యా రాజీనామా ఎందుకు

## -రణదీవేతో వచ్చిన గొడవేంటి

పుచ్చలపల్లి సుందరయ్య.. పరిచయం అక్కర్లేని పేరు. పొగడ్తలకీ, భుజకీర్తులకీ పొంగిపోని మనీషి. తిండీ తిప్పలకు కటకటలాడే కూలీనాలీకి గొంతుక. అలో రామచంద్రా అంటూ అల్లాడే బడుగు బలహీనవర్గాలకు అండాదండ. ఎర్రజెండా అంటే పీక్కోసుకునే వారి ముద్దుబిడ్డ. అందరూ పిలుచుకునే పేరు సుందరయ్య. పార్టీ వర్గాలకు పీఎస్. మార్క్సిజం పొడగిట్టని వాళ్లకు కమ్యూనిస్టు గాంధీ. పుట్టింది- ప్రపంచవ్యాప్తంగా ఎర్రజెండా ఎగిసిపడే మేడే నాడు. 72 ఏళ్ల బతుకులో- తెలివిడి వచ్చిందగ్గర్నుంచీ తన కోసం కాకుండా పరుల కోసం- అర్ధశతాబ్దానికిపైగా పరితపించి 1985 మే 19న ఎర్రజెండాను చుట్టుకుని అరమరికలు లేని అధోజగత్ ను దేవులాడుకుంటూ వెళ్లిపోయారు. అనేకానేక చారిత్రక సంఘటనల రూపశిల్పి. సమాజ మూల మలుపులకు ప్రత్యక్ష సాక్షి. ప్రత్యేక వ్యక్తిత్వాన్ని వదులుకుని సమష్టి వ్యక్తిత్వాన్ని అలవరచుకున్న వారు. కల్లోల సంధ్యలో సంఘర్షణ పడిన వారు. సరిగ్గా ఆయన వర్ధంతి నాడే నా చేతికో పుస్తకం అందింది. దాని పేరే సీపీఐ (ఎం) ప్రధాన కార్యదర్శికి, పాలిట్ బ్యూరో సభ్యత్వానికి నా రాజీనామా.

...

గుర్రం విజయకుమార్. సీపీఐ ఎంఎల్ నాయకుడు. సిద్ధాంతం చదివిన వారు. ఆయన నాకీ పుస్తకం ఇమ్మన్నారంటూ- ఆయన మిత్రుడు, నాకూ పరిచయమున్న- ముప్పాళ్ల భార్గవ శ్రీ ఫోన్ చేశారు. విజయవాడ ఏలూరురోడ్డులోని విశాలాంధ్రలో ఇవ్వండి నేను తీసుకుంటానని చెప్పా. అనుకున్నట్టే ఆయన అక్కడిచ్చిన పుస్తకాన్ని ఆ సాయంత్రం తెచ్చుకున్నా. సుందరయ్య వర్ధంతినాడే ఈ పుస్తకం నా చేతికందడం కాకతాళీయమే కావొచ్చు కానీ గుర్రం విజయ్ కుమార్ నాకు ఎందుకిమ్మన్నారో తెలియదు. కమ్యూనిజమంటే మోజే తప్ప చదివింది తక్కువ. వృత్తిధర్మంలో భాగంగా చాలా ఏళ్లపాటు కమ్యూనిస్టు పార్టీల వార్తలు రాశా. బహుశా అదే కారణమై ఉండొచ్చు. పార్టీ అంతర్గత వ్యవహారాలు, కుమ్ములాటలు, రాజీనామాలాంటి వార్తలంటే పత్రికలకు, విలేఖర్లకు మక్కువెక్కువ. చాలా సందర్భాలలో నేనూ అలాంటి తుంటరి వార్తలు రాసి కొందరి చీవాట్లు, మరికొందరి మెచ్చుకోళ్లు పొందా. అది కూడా కారణమేమో. ఏమైతేనేం, డబ్బులు ఎవరికీ ఊరికే రావన్న యాడ్ కి భిన్నంగా ఈ పుస్తకం నాకు ఉద్దరగానే దక్కింది.

.....

1970-1980ల మధ్యకాలం.. దేశానికి గడ్డుకాలం. రైతాంగ పోరాటాలు, ఎత్తుగడల పంథాలు సన్నగిల్లాయి. అధికారమే సర్వస్వమైంది. కాంగ్రెస్ కు పోటీ కమ్యూనిస్టులనే భావన సడలింది. మతమంటూ శివాలెత్తినోళ్లు ఓ పక్క మితిమీరిన దేశభక్తులొకపక్క. ఇందిరాగాంధీ దేశంలో ఎమర్జెన్సీ పెట్టింది. తిట్టినోళ్లందర్నీ ఈడ్చిఈడ్చి కొట్టింది. గొంతెత్తితే పీకమీద కాలేసి తొక్కినంత పన్జేసింది. జైళ్లు నిండాయి. కీచు గొంతుకలు తప్ప పెద్ద నోళ్లు మూతపడ్డాయి. ఆ ఎమర్జెన్సీ కమ్యూనిస్టుల్లోనూ కలతలు రేపింది. కక్కా, మింగాలేకుండా చేసింది. మితవాదుల సదుగులిరిగాయని సంతోషపడాలో జనశక్తుల స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు ఉడిగాయని బాధపడాలో తెలియని సందర్భం.

1975 ఆగస్టు 22... రాజీనామాపై..

ఈ తేదీకి ముందే అంటే 1975 జూన్ లోనో జూలైలోనో పుచ్చలపల్లి సుందరయ్య సీపీఐ (ఎం) ప్రధాన కార్యదర్శికి, పాలిట్ బ్యూరో సభ్యత్వానికి రాజీనామా చేశారు. 1975 ఆగస్టు 8న ఎందుకు రాజీనామా చేయాల్సి వచ్చిందో సుదీర్ఘంగా వివరించారు. అందుకే ఈ పుస్తకం 128 పేజీలైంది. ఎవరెవరితో ఏయే విషయాలపై ఘర్షణ పడాల్సి వచ్చిందో, ఎందుకు పడాల్సివచ్చిందో రాశారు. అయితే ఇవన్నీ దేశాన్ని ఎలా నడపాలనే దానిపై అభిప్రాయభేదాలే తప్ప సొంత ఆస్తుల కోసమో పదవుల కోసమో వచ్చినవి కావు. మొత్తం పది అంశాలపై సుందరయ్యకి పాలిట్ బ్యూరోతో, కేంద్రకమిటీతో తేడాలున్నట్టు తెల్తుంది. చదవాలనుకునే వారికి వీలుగా ఈ వివరణలుంటాయి. మాకినేని బసవపున్నయ్య అప్పటికే పాలిట్ బ్యూరోను వదిలేసి విజయవాడ వచ్చారు. మరో పాలిట్ బ్యూరో సభ్యుడు రామమూర్తి రాజీనామా చేశారు. బీటీ రణదీవేతో సుందరయ్యకు ఘర్షణ ఉంది. పార్టీలో మనసిప్పి మాట్లాడుకునే స్థితి లేదు. రాజకీయ, నిర్మాణ సమస్యలపై ఒకే మాట మీదుండే పాలిట్ బ్యూరోలో, కేంద్ర కమిటీలో బలం లేకుండా పోయింది. దీంతో సుందరయ్యను ఒంటరితనం వెంటాడింది. వాటన్నింటి ఫలితమే రాజీనామా అంటూ సుందరయ్య రాసుకొచ్చారు.

సుందరయ్య ఏమన్నారంటే...

ఆయన ఏమన్నారంటే..." అత్యవసర పరిస్థితికి వ్యతిరేకంగా పోరాటడమనే పేరిట సామ్రాజ్యవాద అనుకూల, అర్ధ సైనిక ఫాసిస్టు ఆర్.ఎస్.ఎస్. గుండెకాయగా ఉండే జనసంఘ్ తో సమష్టి పోరాటాలకు అనుకూలంగా కేంద్ర కమిటీ మెజారిటీ తీర్మానించింది. అది మన పార్టీకీ, ఇటు దేశంలోనూ, విదేశాల్లో ఉండే ప్రజాస్వామిక సమూహాలలో నష్టదాయకమని, సామ్రాజ్యవాద వ్యతిరేక సోషలిస్టు శక్తులు వేరుపడడానికి దారి తీస్తుందని భావిస్తున్నా... "

"మనం ఒక విప్లవకర పార్టీగా, కార్మికవర్గ పార్టీగా మార్క్సిజం లెనినిజం పునాదిగా ఉన్న మన పార్టీ నిజమైన విప్లవకర పార్టీని నిర్మించే కర్తవ్యాన్ని తీవ్రంగా చేపట్టడం లేదని భావిస్తున్నా"


"పాలిట్ బ్యూరోను ఐక్యపరచలేక పోతున్నా. అనేక సమస్యలపై అంగీకరించలేకపోతున్నా. అందువల్ల నేను పార్టీ, ప్రజా ఉద్యమాల పురోగతికి అడ్డం కావడం లేదు గదా అని రెండేళ్లుగా ఆలోచించి" రాజీనామా నిర్ణయానికి వచ్చారు.

ఎంత మానసిక క్షోభపడి ఉంటారో...

సొంతబిడ్డలా సాకి సంతరించి జవసత్వాలను కూడబెట్టిన పార్టీ పదవులకు రాజీనామా చేయడానికి ముందు ఆయనెంత మానసిక క్షోభ పడి ఉంటారో ఊహించవచ్చు. గత్యంతరం లేని స్థితిలోనే ఆయన ఈ నిర్ణయానికి వచ్చి ఉండవచ్చు. ఆ రాజీనామా పత్రం ఊళ్లలోని కార్యకర్తల వరకు వెళ్లాలని, అందరూ చదవాలని, మాట్లాడాలని కోరుకున్నారు. ఇలా చేయడం ఒక్క కమ్యూనిస్టులకే సాధ్యమవుతుంది. అందువల్లే ఆయన తన రాజీనామా లేఖను పార్టీ పత్రికలోనూ ప్రచురించాలని కోరారు.

తప్పుల్ని దిద్దుకుని ముందుకెళ్లాలంటే...

కమ్యూనిస్టులు ఇప్పుడు కత్తుల వంతెనపై నడుస్తున్నారు. అస్తిత్వ పోరాటం చేస్తున్నారు. ఒకప్పుడు ఇదే సుందరయ్య పార్లమెంటులో నెహ్రూ, పటేల్ మీద మీసం మెలేసినోడు. కాంగ్రెస్ పై కాలుదువ్వినోడు. కానీ నేడెక్కడ?




4వేల మందిని బలిదానం చేసిన తెలంగాణ సాయుధ పోరు గడ్డపై కమ్యూనిస్టుల ఊసు లేదు. 30 ఏళ్లు ఎదురులేకుండా గెలిచిన పశ్చిమ బెంగాల్ లో ఎక్కడ??, త్రిపురలో ఎక్కడ??.. కేరళలో లేకుంటే కమ్యూనిస్టులు కనుమరుగయ్యారని ఊదరగొట్టేవారు..

ఇటువంటి గడ్డుకాలంలో కామ్రేడ్ గుర్రం కోటయ్య మెమోరియల్ కమిటీ (పొన్నెకల్లు, గుంటూరు జిల్లా) ఈ పుస్తకాన్ని తీసుకొచ్చింది. ఎటువంటి వ్యాఖ్యానాలు లేకుండా ఉన్నదున్నట్టు పాఠకుల ముందుంచింది. ఇప్పటికే ఈ పుస్తకం చేరాల్సిన వాళ్లకి చేరింది. చదివి అర్థం చేసుకున్నోడికి చేసుకున్నంత. కమ్యూనిస్టు పార్టీలకు కొత్త జవసత్వాలు ఇవ్వాలనుకునే వారు ఈ పుస్తకాన్ని కచ్చితంగా చదవాల్సిందే. లోపాలెక్కడున్నాయో వెతకాల్సిందే. దాపరికం లేకుండా మాట్లాడాల్సిందే. పూర్వవైభవానికి నిచ్చెన మెట్లు వేయాల్సిందే. పుస్తకం చివరిపేజీలో తరిమెల నాగిరెడ్డికి నివాళులర్పిస్తూ సుందరయ్య చేతిరాతతో రాసిన లేఖ వేయడం బాగుంది. పీఎస్, సీసీ, పీబీ లాంటి అబ్రివేషన్స్ కి పూర్తి పేర్లు ఒక్కసారైనా రాస్తే ఇప్పటివాళ్లకు తెలుస్తుంది.

పుస్తకం కావాల్సిన వాళ్లు కర్నాటి వెంకటరామ్ సెల్ నెంబర్ 9848365778కి ఫోన్ చేయండి. ధర వంద రూపాయలు

Printed & published owned by K.SRAVAN KUMAR. Printed Published RK PRINTING PRESS at 6-1-948 Boyawada Street Nalgonda.Pin : 508001. Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. RNI.NO.APTEL/2009/29433.(CELL ) 9866330400 prajaveekshanam@gmail.com